RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial
Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 247 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

బుధవారం 11, జనవరి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## అమృత్‌సర్ స్వర్ణదేవాలయం సందర్శించిన రాహుల్



**చండీగఢ్,జనవరి10(ప్రజామంటలు):** కాంగ్రెస్ నేత రాహుల్ చేపడుతున్న భారత్ జోడోయాత్ర బుధవారం పంజాబ్‌లో ప్రవేశించ నుంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఆయన అమృతసర్‌లోని స్వర్ణ దేవాలయాన్ని సందర్శించారు. పంజాబ్ కాంగ్రెస్ చీఫ్ అమరీందర్‌సింగ్ రాజా వారింగ్, ప్రతిపక్ష నేత పర్తాప్ సింగ్ భజ్వా, స్థానిక ఎంపి గుర్జీత్ సింగ్ ఔజ్లా, ఇతర పార్టీ నేతలు ఉన్నారు. 116వ రోజు హర్యానాలోని అంబాలాలో జోడోయాత్ర ముగిసిందని ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నే జైరాం రమేష్ ట్వీట్ చేశారు.



## నాకు గాడ్‌ఫాదర్ తెలంగాణ ప్రజలే..!

- బిఆర్ఎస్‌లో మనిషిగా కూడా విలువనివ్వలేదు
- అధికార మదంతో విర్రవీగుతున్నారు
- నిరంతరం ప్రజల్లోనే ఉంటున్నా
- అక్రమాలతో పైకి రాలేదు..కష్టపడి వచ్చా
- పార్టీ మారాక అవమానాలపై వివరిస్తా
- ఆత్మీయ సమావేశంలో పొంగులేటి సంచలన వ్యాఖ్యలు

**ఖమ్మం,జనవరి10(ప్రజామంటలు):** ప్రజల ఆశీర్వాదం ఉంటే పదవులు అవే వస్తాయని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అధికారం లేకున్నా నిత్యం ప్రజల్లోనే ఉన్నానని చెప్పారు. తన అభిమానులు, అనుచరులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పొంగులేటి మాట్లాడారు. కేసీఆర్,కేటీఆర్‌పై నమ్మకంతోనే నాడు టీఆర్ఎస్‌లో చేరానని వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీ హైకమాండ్ తీరుపై శ్రీనివాస్‌రెడ్డి పరోక్షంగా తీవ్ర ఆరోపణలు చేశారు. పదవులు ఇచ్చినా ఇవ్వక పోయినా మనిషిని మనిషిలా చూడాలని కోరారు. పినపాక నియోజకవర్గ మద్దతుదారులతో ఖమ్మంలో పొంగులేటి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తీవ్ర ఆవేదనతో పలు కీలక వ్యాఖ్యలు చేశారు. అధికార మదంతో రెచ్చిపోయినా... ప్రజలు తీర్పు ఇచ్చే రోజు ఎంతో దూరంలో లేదన్నారు. కష్టాలు చెప్పుకుంటేనే ఉలిక్కిపడుతున్నారని వ్యాఖ్యానించారు. కేవలం కేటీఆర్‌తో ఉన్న చనువుతోనే ఇంతకాలంలో బీఆర్ఎస్‌లో కొనసాగినట్లు చెప్పుకొచ్చారు. పార్టీ మారిన తర్వాత ఎలాంటి కష్టాలొచ్చాయో సమయం వచ్చినప్పుడు చెబుతానని పొంగులేటి వెల్లడించారు.తనకు రాజకీయాల్లో గాడ్ ఫాదర్ ఎవరూ లేరు.. తెలంగాణా ప్రజలే గాడ్ ఫాదర్ అని పొంగులేటి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన తనుపార్టీమారడం ఖాయమన్న సంకేతాలు ఇచ్చారు. ఇక బిఆర్ఎస్‌తో తెగదెంపులు చేసుకుంటున్నన్ల

మిగతా... 2లో

## ఫిబ్రవరి తొలివారంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ?

- ఈ ఏడాదికి ఇవే చివరి సమావేశాలు
- ఎన్నికల ఏడాది కావడంతో కేటాయింపులపై ఆసక్తి
- కేంద్ర బడ్జెట్ ప్రకటించాకనే రాష్ట్రబడ్జెట్‌కు కసరత్తు

**హైదరాబాద్,జనవరి10(ప్రజామంటలు):** తెలంగాణ అసెంబ్లీ బ్జడెట్ సమావేశాలు ఫిబ్రవరి తొలివారంలో నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫిబ్రవరి1న కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. ఈ బడ్జెట్ తరవాత ఇక్కడ సమావేశాలను జరపాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ ఏడాదిలోనే మళ్లీ ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుంది. నవంబర్‌తో అసెంబ్లీ ఎన్నికల సమయం

మిగతా... 2లో





## సిఎస్ సోమేశ్ కుమార్ ఎపికి వెళ్లాల్సిందే..

- కేంద్రం ఆదేశాల మేరకు హైకోర్టు తీర్పు
- తెలంగాణలో కొనసాగడంపై క్యాట్ ఉత్తర్వులను కొట్టేవేత

**హైదరాబాద్,జనవరి10(ప్రజామంటలు):** తెలంగాణకు సీఎస్ సోమేశ్ కుమార్ కేటాయింపును రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చింది. చీఫ్ సెక్రటరీగా తెలంగాణలో సోమేశ్ కుమార్ కొనసాగింపును రద్దు చేస్తూ హైకోర్టు సీజే జస్టిస్ ఉజ్జల్ భూయాన్ బెంచ్

మిగతా... 2లో

## జిఎస్టీ లెక్కలు తప్పయితే రాజీనామా మొఖాన కొడతా..

- కుర్‌కురేలు పంచిన కిషన్ రెడ్డి ఆరోపణలు చేయడమా
- రాష్ట్రానికి ఓ నాలుగు మంచి పనులయినా చేశారా
- ఇప్పుడు ట్రైలర్ మాత్రమే..2023లో అసలు సినిమా చూపిస్తాం
- మోడీ దేశానికి ఏంచేశాడని దేవుడయ్యాడో చెప్పాలి
- సెస్ పాలకమండి సభలో మంత్రి కెటిఆర్ ఘాటు విమర్శలు



**రాజన్నసిరిసిల్ల,జనవరి10(ప్రజామంటలు):** జిఎస్టీ వసూళ్లు, రాష్ట్రానికి కేటాయింపులపై కేంద్రంపై మంత్రి కెటిఆర్ మరోమారు మండిపడ్డారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లక్ష్యంగా ఘాటు విమర్శలు చేశారు. తాను చెప్పే లెక్కలు తప్పయితే మంత్రిపదవి విసిరి అవతల పడేస్తానని సవాల్ చేశారు. రాష్ట్రం నుంచి జీఎస్టీ కింద 3 లక్షల 68 వేల కోట్లు కేంద్రానికి కడితే.. లక్షా 68వేల కోట్లు మాత్రమే ఇచ్చారని కేటీఆర్ ఆరోపించారు. తాను చెప్పిన లెక్క తప్పని నిరూపిస్తే.. తన మంత్రి పదవికి రాజీనామా చేసి మీ మొఖాన పారేస్తానని కేటీఆర్ కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సవాల్ విసిరారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన సెస్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా వినియోగదారులు, రైతులతో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. సెస్ ఎన్నికల సమయంలో బండి సంజయ్ రూ.5కోట్లు తీసుకువచ్చాడని.. అభ్యర్థులు ఆగమై తనకు ఫోన్లు చేశారని చెప్పారు. డబ్బులు పంచినోళ్లే మళ్లీ బీఆర్ఎస్‌పై ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిపై కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గుజరాత్ పైసలు ఎన్ని వచ్చినా.. కేసీఆర్‌నే ముఖ్యమంత్రిని చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా దిశానిర్దేశర చేసిందన్నారు. సెస్‌లో గెలువలేనోడు రాష్ట్రంలో గెలుస్తారా?.. మొన్న చూసింది ట్రైలరే.. 2023లో అసలు సినిమా చూపిస్తాం అన్నారు. తెలంగాణలో బీజేపీని నడిపేవాళ్లు మూర్ఖులని.. మెదడు ఎక్కడుంది? మోకాళ్లలో ఉందా?.. దమ్ముంటే తమకంటే ఎక్కువగా మంచి పనులు చేసి ప్రజల మనసులను గెలవాలని హితవు పలికారు. రాజన్న సిరిసిల్ల జిల్ల అభివృద్ధిలో దేశం మొత్తంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా విద్యుత్‌ను సరఫరా చేయాలని, సిరిసిల్ల జిల్లా సెస్ పరిధిలో ప్రత్యేక విద్యుత్ ప్రణాళిక రూపొందించాలన్నారు. ఎన్ని నిధులైనా ఇప్పిస్తానన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఎవరికి దేవుడు.. నీకా గుజరాత్ కా అంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని నిలదీశారు. పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచినోడని, నల్లచట్టాలు తెచ్చి రైతులను చంపినోడు దేవుడట.. చేనేత మీద పన్నువేసినోడు దేవుడా అంటూ నిలదీశారు. డీజిల్, పెట్రోల్ ధరలు పెంచుతూ.. ఆర్టీసీ ధరలు పెంచొద్దంటారని.. మరి బస్సులు ఎలా నడుపమంటారని ధ్వజమెత్తారు. కేంద్ర ధరలు పెంచడంలో ఆర్టీసీ చార్జీలు పెరిగాయని స్పష్టం చేశారు. కర్ణాటక, మహారాష్ట్ర మధ్య సరిహద్దు గొడవ నడుస్తుందన్న కేటీఆర్.. ఆ రెండు రాష్ట్రాల్లో ఉన్నది బీజేపీ ప్రభుత్వమేనన్నారు. రాష్ట్రాలగొడవ పరిష్కరించని మోదీ రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఆపారా అని ప్రశ్నించారు. 14 మంది ప్రధానులు చేసిన అప్పు.. ఎంతో ..అంతమొత్తం మోదీ ఒక్కరే చేశారని విమర్శించారు. కిషన్‌రెడ్డి కరోనా సమయంలో కుర్‌కురే ప్యాకెట్లు పంచారని విమర్శించిన కేటీఆర్.. తెలంగాణకు కేంద్ర నిధుల విషయంలో సవాల్ విసిరారు. రాష్ట్రం నుంచి కేంద్రానికి రూ.1.68లక్షల కోట్లు వెళ్లాయని, కేంద్రం

మిగతా... 2లో

## ఖమ్మంలో కంటివెలుగు రెండోదశ ప్రారంభం

- సిఎం కెసిఆర్ చేతులమీదుగా ప్రారంభించాలని నిర్ణయం
- సిద్దిపేటలో అధికారులతో సమీక్షించిన మంత్రి హరీష్ రావు

**సిద్దిపేట,జనవరి10(ప్రజామంటలు):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవదశ కంటివెలుగు ప్రారంభం ఖమ్మం జిల్లా నుంచి మొదలవుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సీఎం కేసీఆర్‌తో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు సైతం హాజరు కానున్నారని ఆయన తెలిపారు. మంగళవారం సిద్ధిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కంటి వెలుగు అవగాహన సదస్సులో మంత్రి మాట్లాడారు. సీఎం కేసీఆర్

మిగతా... 2లో






## ఎన్టీఆర్ ట్రస్టులో చండీయాగం

### లోకేశ్‌ను కలిసిన తారకరత్న

**హైదరాబాద్,జనవరి10(ప్రజామంటలు):** ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో తెలంగాణ రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో దశమహా విద్యాపూర్వక నవ చండీయాగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. టీటీడీపీ నేతలు రావుల చంద్రశేఖర్ రెడ్డి , అరవిందకుమార్ గౌడ్ , నర్సిరెడ్డి , స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే టీడీపీ పార్టీ యువనేత నారా లోకేష్‌తో, నందమూరి తారకరత్న మర్యాద పూర్వకంగా కలిశారు. వీరిద్దరి మధ్య ఫ్యామిలీ విషయాలతో పాటు రాజకీయ చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. రాబోయే ఎన్నికల్లో పోటీ చేసే

మిగతా... 2లో


## మరోమారు ప్రమాదకర స్థాయికి కాలుష్యం


కాలుష్యకారక వాహనాలపై నిషేధం



2లో

## ప్రజానాడి



## ధర్మపురి స్వామిని దర్శించుకొన్న నెల్లూరు పీఠాధిపతి

**ధర్మపురి జనవరి 10 (ప్రజా మంటలు):** నెల్లూరు పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ ఆచార్య శ్రీహరి తీర్థస్వామి వారు శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి ముందుగా దేవస్థానం సాంప్రదాయం ప్రకారం మేళతాళాలతో స్వాగతం పలికి పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనం ఇచ్చిన తదుపరి శ్రీస్వామి వారి శేష వస్త్రం ప్రసాదం ఇచ్చి సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో దేవస్థానం వేదపండితులు ముత్యాల శర్మ , ముఖ్య అర్చకులు నంభి శ్రీనివాసాచార్యులు, అర్చకులు నంభి నరసింహ మూర్తి, వామనాచార్య, బజ్జ సంతోష్ కుమార్, రాజగోపాల్, సముద్రాల వంశీకఅష్ణ , సిబ్బంది మరియు వారి శిష్య బఅందం పాల్గన్నారు.



## జీవిస్తూ... జీవిస్తూ... రక్తదానం చేయండి మరణిస్తూ... మరణిస్తూ... నేత్రదానం చేద్దాం..

**కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన మరియు సంసిద్ధతపై అధికారులతో జిల్లా ఇంచార్జ్ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమీక్షా సమీక్ష**




**జగిత్యాల జనవరి 10 (ప్రజా మంటలు):** ప్రపంచంలో ఇదివరకు ఎక్కడ, ఎవరు కూడా ఆలోచించని కాంతి వెలుగు కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలోనే ప్రారంభించామని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 18 నుండి ప్రారంభించాం నున్న కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన మరియు సంసిద్ధత పై అధికారులతో జిల్లా ఇంచార్జ్ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇది ఒక గిన్నిస్ బుక్ రికార్డ్ కానుంది, సుమారు కోటిన్నర వయోజనులకు కంటి పరిక్షచేస్తూ, అవసరమైన వారికి మందులు, కంటి అద్దాలు, రీడింగ్ గ్లాసెస్ ఉచితంగా ఇస్తూన్నారని, పరీక్షలో అవసరమైతే ఆపరేషన్ కూడా చేసే ప్రణాళిక చేపట్టారని ఆయన తెలిపారు.కంటి వెలుగు ప్రజల్లోకి తీసుకువెళ్ళడంలో ప్రజా ప్రతినిధులు కీలకం, తమ ప్రాంతంలోని 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ముఖ్యంగా వయోజను, వఅద్ధులు అందరు కంటి పరీక్షలు చేసుకునేలా ప్రోతహిస్తూ, వారికి సహాయయం చేస్తు ,సేవలో పాలుపంచు కోవాలని కోరారు, రేపటినుండి రెండు రోజుల్లో మండల పరిషత్ సమా వేశాలు, ఆతరువాత, గ్రామాలు, వార్డుల వారిగా ప్రజా ప్రతినిదులతో సమావేశాలు ఏర్పాటు చేసి కార్యక్రమం పై ఇంకనూ పూర్తి అవగాహణ కల్పించే భాధ్యత అన్నీ స్థాయిల ప్రజా

మిగతా... 2లో

# ఫిబ్రవరి తొలివారంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ?

**మొదటి పేజీ తరువాయి..**

ముగియనున్న నేపథ్యంలో ఇవే చివరి సమావేశాలు కానున్నాయి. దీంతో బడ్జెట్ సమావేశాల్లో తుది బడ్జెట్ కూడ కానుంది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ ప్రభుత్వానికి చివరి బడ్జెట్ కానుంది. పైగా ఇది ఎన్నికల సంవత్సరం కావడంతో ఆచీతూచీ బడ్జెట్ రూపొందించాలని తెలంగాణ ప్రభుత్వం భావి స్తోంది. అంతేకాక ఫిబ్రవరి 1న పార్లమెంటులో ప్రవేశ పెట్టనున్న కేంద్ర బడ్జెట్‌ను క్షుణ్ణంగా పరిశీలించిన పిదప రాష్ట్ర బడ్జెట్ పై ప్రణాళికలు చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇకపోతే మార్చి 7న జరిగిన గతేడాది అంటే 2022-23 బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఈ సంవత్సరం 2023-24 బడ్జెట్ సమావేశాలను నెల ముందే జరపాలనే యోచనలో రాష్ట్రం ఉందని సమాచారం. బడ్జెట్ సమావేశాలను ఎన్ని రోజులు నిర్వహిస్తారు..ఎప్పటి నుంచి జరుపుతారన్న దానిపై ప్రబుత్వం నుంచి స్పష్టత రావాల్సి ఉంది. మరోవైపు ఫిబ్రవరి 1వ తేదీన కేంద్రం కూడా 2023-24 బడ్జెట్ ను పార్ల మెంటులో ప్రవేశపెట్టనుంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి రూ.2,56,958 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన తెలంగాణ ప్రభుత్వం.. 2023-24 బడ్జెట్ ప్రతిపాదనలను ఆహ్వానిస్తున్నట్టు ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. అన్ని శాఖలు ఈ నెల 13వ తేదీలోపు తమకు ప్రతిపాదనలు పంపాలని, అలాగే 12వ తేదీలోపే అవి ముఖ్య కార్యదర్శులకు చేరాలని ఆదేశించారు. కాగా, ఇప్పటికే అమల్లో ఉన్న పథకాలతో పాటు 2022-23 బడ్జెట్ లో దళితబంధు కోసం కేటాయించిన నిధులను వినియోగించకపోవడం, ఆ పథకం రెండో విడత ప్రారంభం కాకపోవడం, గిరిజన బంధు కూడా ఇస్తామని సీఎం కేసీఆర్ గతంలో ప్రకటించడంతో వీటిపై అసెంబ్లీలో ఆయన ఏం చెబుతారో అన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది. ప్రస్తుత ఏడాదిలో అంచనా వేసిన మేరకు కేంద్ర గ్రాంట్లు, అప్పులు అందడంలేదు. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచు కునే బడ్జెట్ రూపకల్పన ఉంటుందని అధికారిక వర్గాలు చెబుతున్నాయి. ఎన్నికల సంవత్సరం కావడంతో ఆకర్శక పథకాలకునిధుల కేటాయింపు పెరిగే అవకాశం ఉంది. అలాగే దళితబంధు,గిరిజన బంధు, డబుల్ ఇళ్లకు కేటాయింపులు పెంచనున్నారు. ఇప్పటికే ఆర్థికమంత్రి హరీష్ రావు తనవద్ద ఉన్న సమాచారంతో కసరత్తు కూడా ప్రారంభించారు.

# ఎన్టీఆర్ ట్రస్టులో చండీయాగం లోకేశ్‌ను కలిసిన తారకరత్న

**మొదటి పేజీ తరువాయి..**

ఉద్దేశం ఉందని ఇటీవల తారకరత్న వెల్లడించారు. ఈ క్రమంలో వీరిద్దరి భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. రాబోయే ఎన్నికల్లో తారక రత్న ఎమ్మెల్యే టికెట్ విషయమూ చర్చకు వచ్చినట్లు సమా చారం. తారకరత్న ఏపీ నుండి పోటీకి సిద్ధమైతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అయితే తారకరత్న ఎక్కడి నుంచి పోటీ చేస్తారనే అంశం ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లో నందమూరి కుటుంబం సంపూర్ణ మద్దతు తెలుగుదేశానికి ఉంటుందని తారకరత్న ఇప్పటికే వెల్లడించారు. నందమూరి, నారా కుటుంబాల మధ్య చిచ్చు పెట్టే విధంగా కొందరు చేసే వ్యాఖ్యలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. గతంలోనూ తారకరత్న టీడీపీకి మద్దతుగా పలు జిల్లాల్లో పర్యటించారు.

# ఇండోనేషియాలో భారీ భూకంపం

**రిక్టర్ స్కేలుపై 7.7గా నమోదు**

**సునామీ ముప్పు లేదన్న శాస్త్రవేత్తలు**

**తానింబర్,జనవరి10:** ఇండోనేషియాలో మంగళవారం భారీ భూకంపం సంభవించింది. తానింబర్ ప్రాంతంలో మంగళవారం సంభవించిన భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 7.7గా నమోదైందని యూరోపియన్ మెడిటరేనియన్



సీస్మోలాజికల్ సెంటర్ ట్వీట్ చేసింది. ఈ భూకంపం వల్ల సునామీ ముప్పు లేదని శాస్త్రవేత్తలు చెప్పారు. ఇండోనేషియాలోని టువల్ ప్రాంతానికి నైరుతి దిశలో 342 కిలోమీటర్ల దూరంలో మంగళవారం తెల్లవారుజామున భూకంపం వచ్చింది. ఆస్ట్రేలియా, తైమూర్ లెస్టే, ఇండోనేషియాలలో సుమారు 14 మిలియన్ల మంది ప్రజలు భూప్రకంపనల బారిన పడ్డారు. ఈ భూకంపం తర్వాత మరిన్ని భూకంపాలు సంభవించవచ్చని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యూరోపియన్ మెడిటరేనియన్ సీస్మోలాజికల్ సెంటర్ కోరింది. ఇండోనేషియాలోని జావా ప్రావిన్స్‌లో 5.6 తీవ్రతతో సంభవించిన భూకంపం కారణంగా కనీసం 318 మంది మరణించారు. పశ్చిమ జావాలోని సియాంజూర్ ప్రాంతంలో మధ్యాహ్నం 1:21 గంటలకు 5.6 తీవ్రతతో భూకంపం సంభవించిందని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే తెలిపింది.

# రష్యా విమానానికి బాంబు బెదిరింపు

**అత్యవసరంగా జామ్‌నగర్‌లో ల్యాండ్**

**తనిఖీలు చేపట్టి ప్రమాదంలేదని గుర్తింపు**

**అహ్మదాబాద్,జనవరి10:** మాస్కో -గోవా చార్టర్డ్ విమానానికి బాంబు బెదిరింపు రావడంతో విమానయాన శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. 244 మంది ప్రయాణికులతో మాస్కో నుంచి గోవాకు బయలుదేరిన చార్టర్డ్ విమానంలో బాంబు పెట్టామని గోవా ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలరుకు బెదిరింపు రావడంతో విమానాన్ని గుజరాత్‌లోని జామ్‌నగర్‌కు మళ్లించారు. మాస్కో నుంచి గోవాకు వస్తున్న అజూర్ ఎయిర్ విమానంలో బాంబు బెదిరింపు రావడంతో భారత అధికారులు ఎంబసీని అప్రమత్తం చేశారు. ఈ విమానం జామ్‌నగర్ ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ బేస్‌లో అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. విమానంలోని ప్రయాణికులందరూ సురక్షితంగా ఉన్నారు, అధికారులు విమానాన్ని తనిఖీ చేశారని రష్యా రాయబార కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. రష్యా విమానాన్ని ఐసోలేషన్ బేలో ఉంచామని విమానాశ్రయ అధికారులు తెలిపారు.

మాస్కో చార్టర్డ్ విమానంలోని 244 మంది ప్రయాణికులు, సిబ్బందిని సురక్షితంగా బయటకు తరలించినట్లు జామ్‌నగర్ జిల్లా కలెక్టర్ సౌరభ్ పర్థీ తెలిపారు. ఎయిర్‌పోర్టులో నిపుణులు బాంబుల గుర్తింపు, నిర్వీర్యం చేసే పనులు జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. సెక్యూరిటీ ఏజెన్సీలు విమానాశ్రయాన్ని 9 గంటల పాటు చుట్టుముట్టాయి. విమానం, ప్రయాణీకులను తనిఖీలు చేశారు.

# నాకు గాడ్‌ఫాదర్ తెలంగాణ ప్రజలే..!



**మొదటి పేజీ తరువాయి..**

ఆయన వ్యాఖ్యలను బట్టి అర్థం అవుతోంది. తాను ప్రజలను ఆదరించేందుకు వెళితే దాన్ని కూడా మరో కోణంలో చూశారు. మీకు మంచి చేయడం రాదు. చేసే వాళ్లను అడ్డుకుంటారు. నేను ఈ రోజు గంగిరెద్దు లా రాలె. గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా ప్రజల్లో ఉన్నా. నేను సెక్యూరిటీ అడగలేదు. ఉన్న సెక్యూరిటీని తగ్గించిన నాకు ఇబ్బంది లేదు. నేను ఏమి అరాచకాలు చేయలేదు. గతంలో నూ ఆయన ఇలాంటి కామెంట్లే చేశారు. చేపలు నీళ్ళల్లో ఉండటం సర్వసాధరణమన్న ఆయన.. నీళ్ళల్లో ఉండే చేప బయటకు వస్తే బతకదన్నట్లు.. రాజకీయ నాయకుడు ప్రజల్లో ఉన్ననాడే, వారితో మమేకమై, అభిమానం పొందిననప్పుడే నాయకుడిగా రాణించగలుగుతాడని అన్నారు. నాలుగున్నర ఏళ్లలో ఏ పదవి లేకపోయినా, జనం నుంచి అపూర్వ స్పందన వచ్చిందంటూ పొంగులేటి వ్యాఖ్యలు చేశారు. గడిచిన నాలుగేళ్లలో పార్టీలో ఏం గౌరవం పొందామో మీకూ తెలుసు. ప్రజల ఆశీస్సులతో కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తా. లక్షల మంది అభిమానించే సైనికులు, అభిమానులు ఉన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రతి గ్రామంలో తిరిగి ప్రజల్ని కలుస్తా. ఎన్ని కష్టాలు వచ్చినా ప్రజలను వదిలేది లేదు. నన్ను ఇబ్బంది పెట్టినా.. ప్రజల నుంచి వేరుచేయలేరు. నిజాన్ని అప్పుడూ నిర్భయంగా చెప్పాను, ఇప్పుడూ చెబుతాను.... నా వ్యాపార లావాదేవీలపై త్వరలోనే చెబుతాను అని వెల్లడించారు. నేను సెక్యూరిటీ అడిగితే మీరు ఇవ్వలేదు... ఇప్పుడు నా భద్రత తగ్గించినా నేను అడగను, ఉన్న ఇద్దరు గన్ మన్లను తీసేసినా నేను బాధపడను...నాకు సెక్యూరిటీ అవసరంలేదు అని పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు శారు. చిన్న రైతు కుటుంబంలో జన్మించిన వ్యక్తినన్న ఆయన.. ఆ తరువాత కాంట్రాక్టర్‌గా పని చేసినట్లు చెప్పారు. భగవంతుడి ఆశీస్సుల తో ఆర్థికంగా ఎదిగినట్లు వివరించారు. డబ్బులు సంపాదించడమే కాకుండా పదిమందికి ఉపయోగ పడాలనేది తన ఉద్దేశ్యమన్నారు. తన నియోజక వర్గ పరిధిలో లేకపోయినా ఎప్పటి నుండో పినపాకతో సన్నిహితంగా ఉన్నానని.. కానీ కొందరు ఇప్పుడు ఇక్కడ ఏం పని అడుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ప్రజల కోసం, కష్ట సుఖాలు తెలుసుకునేందుకు వస్తున్నట్లు.. నాడు కేసీఆర్ , కేటీఆర్ పిలుపుతో పార్టీలో చేరినట్లు తెలిపారు. కానీ గత నాలుగు సంవత్సరాలుగా అనేక పరిణామాలు చోటుచేసు కున్నాయని, కేటీఆర్‌తో సాన్నిహిత్యంతో అవమానాలు జరుగుతున్నా ఓపిక పట్టామని చెప్పారు. తనతో పాటు, తనతో ఉన్న వాళ్లకు కనీస గౌరవం ఇవ్వలేదని కామెంట్ చేశారు. పార్టీ మార్పుపై మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అభిప్రాయాలు స్వీకరించే కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో ఆయన ఖమ్మం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఉన్న తన శ్రేయోభిలాషులు, అభిమానులతో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా పినపాక నియోజకవర్గ నేతలతో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఇదిలా ఉంటే ఆయన ఏర్పాటు చేసిన సమావేశం దగ్గర ఫ్లెక్సీల్లో ఇక్కడా కేసీఆర్, కేటీఆర్ ఫొటోలు లేవు. దీంతో పొంగులేటి.. బీజేపీలో చేరడం ఖాయమని.. ఇందుకు ఫ్లెక్సీలే నిదర్శనం అని పొంగులేటి మద్దతుదారులు అభిప్రాయపడుతున్నారు. ఈనెల 18న అమిత్ షా తో పొంగులేటి భేటీకానున్నారు. ఆ సమావేశం అనంతరం బీజేపీలో చేరాలా? వద్దా? అనేది నిర్ణయం తీసుకుంటారు. అనంతరం ప్రధాని మోదీ తో కూడా పొంగులేటి భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఈనెల 18న ఖమ్మంలో సీఎం కేసీఆర్ బహిరంగ సభ జరగనుంది. ఈ సభకు దేశ వ్యాప్తంగా పలువురు రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలుస్తోంది. ఓ వైపు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.. అమిత్ షాతో భేటీ. మరోవైపు కేసీఆర్ ఖమ్మంలో సభ ఏర్పాటు చేయడం తెలంగాణ పాలిటిక్స్‌లో ఆసక్తి రేపుతోంది. తాను పార్టీ మారాల్సి వస్తే ఖమ్మం నడిబొడ్డున లక్షలాది మంది కార్యకర్తల సమక్షంలో కండువా కప్పుకుంటానని శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ మండలాల్లో పర్యటించి ఇటీవల చనిపోయిన కార్యకర్తల కుటుంబాలను, అనారోగ్యానికి గురైన వారిని పరామర్శించారు. అన్నపురెడ్డిపల్లిలో కార్యకర్తలు 'సార్? మీరు పార్టీ మారుతున్నట్లు మీడియాలో వార్తలు వస్తున్నయ్' అని అనగానే పై విధంగా స్పందించారు. 'నేను పార్టీ మారితే నాతో పాటు నా కార్యకర్తలంతా కండువాలు కప్పుకునేలా చేస్తా' అని అన్నారు.

# జిఎస్టీ లెక్కలు తప్పయితే రాజీనామా మొఖాన కొడతా..

**మొదటి పేజీ తరువాయి..**

తెలంగాణకు రూ.2లక్షల కోట్లు ఇచ్చిందన్నారు. నేను చెప్పింది తప్పని నిరూపిస్తే మంత్రి పదవికి రాజీనామా చేస్తానన్నారు. తన మంత్రి పదవికి రాజీనామా చేసి మీ మొఖాన పారేస్తానని కేటీఆర్ కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సవాల్ విసిరారు. గుజరాత్ వాళ్లు వస్తే చెప్పులు మోయడానికి పని చేస్తారని, నాలుగేళ్లలో కరీంనగర్‌కు ఎంపీగా ఉండి బండి సంజయ్ ఏం చేశాడో చెప్పాలని డిమాండ్ చేశారు. ట్రిపుల్ ఐటీ, నవోదయ పాఠశాలలు తీసుకువచ్చావా? అంటూ నిలదీశారు. రాజరాజేశ్వరస్వామికి రూ.10 చందా అయినా రాయించావా? అంటూ ధ్వజమెత్తారు. ఈ సారి కరీంనగర్ పార్లమెంట్‌పై గులాబీ జెండాను ఎగురవేద్దామని, సిరిసిల్ల నుంచి విజయయాత్ర ప్రారంభించి.. ఇక్కడి నుంచే కరీంనగర్ గులాబీ జెండా ఎగురవేద్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో సిరిసిల్ల ప్రథమ స్థానంలో ఉన్న విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 33 జిల్లాలకు సిరిసిల్ల ఒక దిక్సూచి అని చెప్పారు. 14 మంది ప్రధానులు చేసిన అప్పు కన్నా మోడీ 100 రెట్లు ఎక్కువ చేసినా రాష్ట్రానికి మాత్రం మొండి చేయి చూపారని కేటీఆర్ విమర్శించారు. దేశంలో 20 అత్యుత్తమ గ్రామ పంచాయితీల్లో 19 తెలంగాణలో ఉన్నాయన్న కేటీఆర్ అయినా బీజేపీ నేతలు రాష్ట్రాభివృద్ధిపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. నిజం చెప్పులేసుకునే లోపు అబద్ధం ఊరంతా తిరిగి వస్తుందని.. అందుకే అలాంటి అబద్ధాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. మోడీ గుజరాత్ దొస్తుల కోసమే దేశాన్ని నడిపిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. 12 లక్షల కోట్ల రుణాలను కార్పొరేట్ దోస్తులకు మాఫీ చేశారన్నారు. తాను చెప్పేది అబద్ధం అయితే దేనికైనా రెడీ అని స్పష్టం చేశారు. కేసీఆర్ అప్పుతో పాటు అభివృద్ధి కూడా చేశారని చెప్పారు. ఈ సభలో మాజీ ఎంపి వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## బాధ్యతలు స్వీకరించిన సెస్ పాలకమండలి

**మంత్రి కెటిఆర్ సమక్షంలో ప్రమాణస్వీకారం**

**రాజన్న సిరిసిల్ల,జనవరి10(ప్రజామంటలు):** సెస్ నూతన చైర్మన్‌గా చిక్కాల రామారావు, వైస్ చైర్మన్‌గా దేవరకొండ తిరుపతి, డైరెక్టర్లు బాధ్యతలు చేపట్టారు. సిరిసిల్ల పట్టణం సెస్ కార్యాలయంలో నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా మంత్రి కేటీఆర్ హాజరయ్యారు. కేటీఆర్ వీరంతా సమక్షంలో ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ వారిని శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేసి అభినం దించారు. అంతకు ముందు తంగళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని కేటీఆర్ విష్కరించారు. అనంతరం మండల ప్రజాపరిషత్ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిని పల్లి వినోద్ కుమార్, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకే రవిశంకర్, టేస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్, తెలంగాణ పవర్‌లూం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు గడ్డం నర్సయ్య, మున్సిపల్ చైర్ పర్సన్లు జిందం కళా చక్రపాణి, రామతీర్థపు మాధవి, సెస్ ఎండీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్ సోమేశ్ కుమార్ ఎపికి వెళ్లాల్సిందే..

**మొదటి పేజీ తరువాయి..**

తీర్పు వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లాలని సోమేశ్ కుమార్‌ను కోర్టు ఆదేశించింది. రాష్ట్ర విభజన సమయంలో సోమేశ్ కుమార్‌ను కేంద్రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కేటాయిం చింది. దీంతో సోమేశ్ కుమార్ కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్ క్యాట్‌ను ఆశ్రయించారు. ఈ క్రమంలో కేంద్రం ఉత్త ర్వులు నిలిపివేసి తెలంగాణలో కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. క్యాట్ మధ్యంతర ఉత్వర్వులతో సోమేశ్‌కుమార్ ఇంతకాలం తెలంగాణలో కొనసాగుతూ వచ్చారు. ఈ క్రమంలో క్యాట్ ఉత్తర్వులు కొట్టేయాలని 2017లో కేంద్రం హైకోర్టును ఆశ్రయించింది. క్యాట్ మధ్యం తర ఉత్తర్వులను కొట్టివేస్తూ హైకోర్టు సీజే ధర్మాసనం మంగళ వారం తీర్పు వెల్లడించింది. సోమేష్ కుమార్ న్యాయవాది అభ్యర్థన మేరకు తీర్పు అమలు 3 వారాలు నిలిపివేసింది కోర్టు. 2019, డిసెంబర్ నుంచి తెలం గాణ సీఎస్‌గా సోమేశ్ కుమార్ కొనసాగుతున్నారు. మొత్తంగా సోమేష్ కుమార్ క్యాడర్ కేటాయింపు వివాదంపై న్యాయస్థానం కీలక తీర్పు ఇచ్చింది. కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్ ఉత్తర్వులను కొట్టివేసింది. రాష్ట్ర విభజన జరిగినప్పుడు సోమేష్ కుమార్‌ను కేంద్రం ఏపీకి కేటాయించింది. అయితే కేంద్రం ఉత్తర్వులను నిలిపివేసి తెలంగాణలో కొనసాగేలా గతంలో క్యాట్ ఉత్తర్వులు ఇచ్చింది. క్యాట్ మధ్యంతర ఉత్తర్వులతో సోమేష్ కుమార్ తెలంగాణలో సీఎస్‌గా కొనసాగుతున్నారు.

# ఖమ్మంలో కంటివెలుగు రెండోదశ ప్రారంభం

**మొదటి పేజీ తరువాయి..**

ఆదేశాల మేరకు రాష్ట్రంలో కంటి సమస్యతో ఎవరు బాధపడ వద్దని రెండవదశ కార్యక్రమం ప్రారంభిస్తున్నామని తెలిపారు. జనవరి 18 నుంచి జూన్ 30వరకు జరిగే రెండవదశ కంటివెలుగు కొనసాగుతుందని అన్నారు. తొమ్మిది నుంచి సాయంత్రం 4గంటల వరకు సోమవారం నుంచి శుక్రవారం కంటి పరీక్ష చేస్తారని మంత్రి చెప్పారు. జిల్లాకు అదనంగా 35మంది వైద్యులను రిక్రూట్ చేశామని పేర్కొన్నారు. ఉదయం ఇప్పటికే 10లక్షల కళ్ల అద్దాలు ప్రతి జిల్లాకు చేరుకున్నాయని వివరించారు. రెండో దశ కంటి వెలుగుకు రూ. 250కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు.

జిల్లాలో 45 వైద్య బృందాలు, మరో మూడు అదనపు బృందాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రపంచం లోనే సామూహిక కంటి వెలుగు కార్యక్రమం తెలం గాణలో తప్ప దేశంలో ఎక్కడా లేదన్నారు.

ఈ సమావేశంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు ఫారుఖ్‌హుస్సేన్, యాదవ రెడ్డి, జడ్పీ చైర్మన్ రోజా శర్మ, ఎమ్మెల్యే లు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, ఒడితెల సతీశ్, ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, డీఎంహెచ్‌వో కాశీనాథ్ ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# న్యాయస్థానాల్లో సామాజిక న్యాయం ఏదీ

**బిఎస్పీ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ ట్వీట్**



**హైదరాబాద్,జనవరి10(ప్రజామంటలు):** సామాజిక న్యాయం న్యాయస్థానాల నుంచి మొదలు కావాల్సి ఉందని బహుజన సమాజ్ వాదీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్యం తరువాత కూడా ఉన్నత న్యాయస్థానాల్లో 79శాతం అగ్రవర్ణాలకే రిజర్వు చేయబడిందని ప్రవీణ్ కుమార్ ట్వీట్ చేశారు. న్యాయ వ్యవస్థలోనే సామాజిక న్యాయం లేదు.. బయట ఎక్కడ దొరుకుతుందనే ప్రశ్నను ఆయన లేవనెత్తారు. రాజ్యసభలో కూడా ఇలాగే ఉందని, అందుకే జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని రంగాల్లో రిజర్వేషన్లు పెంచాలని బీఎస్పీ డిమాండ్ చేస్తోందని చెప్పారు. దీంతో పాటు ఓ నేషనల్ న్యూస్ పేపర్ లో న్యాయమూర్తుల నియామకాలకు సంబంధించిన ఓ ఆర్టికల్ ను ఆయన షేర్ చేశారు. కేంద్ర పార్లమెంటరీ కమిటీకి న్యాయ మంత్రిత్వ శాఖ కొన్ని కీలక గణాంకాలను వెల్లడించింది. గత ఐదేళ్లుగా అగ్రవర్ణాలకు చెందిన వారికే రిజర్వేషన్లు చేయబడుతున్నాయని, దేశంలోని 25 హైకోర్టుల్లో నియామకాల్లో 79శాతం అగ్రవర్ణాల వారే కావడం అందర్నీ విస్మయానికి గురిచేస్తోందని చెప్పింది. సీట్ల నియామకాలలో 11శాతం కంటే తక్కువున్న దేశ జనాభాలో 35శాతం కంటే ఎక్కువున్న ఓబీసీల నియామకాలలో వివక్ష చూపిస్తోందని తెలిపింది. ఈ వివక్షకు సంబంధించిన మరో అంశమేమిటంటే.. 2018 నుండి హైకోర్టులకు నియమించిన మొత్తం 537 మంది న్యాయమూర్తులలో మైనార్టీ వర్గం నుండి కేవలం 2.6శాతం మంది మాత్రమే నియమితులవ్వడం గమనార్హం అని వెల్లడించింది.




# జీవిస్తూ... జీవిస్తూ... రక్తదానం చేయండి మరణిస్తూ... మరణిస్తూ... నేత్రదానం చేద్దాం..

(మొదటి పేజీ తరువాయి)

ప్రతినిధులపై ఉందని ఈశ్వర్ కోరారు. జిల్లా కేంద్రం నుండి ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించారు, జిల్లలో మొత్తం 46 టీంలు, ఏర్పాటు చేసారు, ప్రతి టీం లో ఒక వైద్యాధికారి, ఒక కంటి పరీక్షాచేసే శిక్షణ పొందిన టెక్నీషియన్ (అప్తో మెట్రిసియాన్), ఎ.ఎన్. యం. పరీక్షించిన అందరి వివరాలు ప్రత్యేకంగా రూపొందించబడిన సాఫ్ట్ వేరే లో నమోదు చేసే డేటా ఎంట్రీ ఆపరేటర్, ఆశ కార్యకర్తలు, ఉంటారని. ప్రతి ఆశ కార్యకర్త తన పరిధి లోని ప్రతి గఅహన్ని సందర్శిస్తు లబ్దిదారులు లను కేంద్రానికి వచ్చేటట్లు, చేస్తుందని తెలిపారు. గ్రామాలలో పంచాయతి సెక్రెటరీ, పట్టణాలలో మున్సిపల్ కమిషనర్, క్యాంపు ఏర్పాట్లు చూసుకోవాలని తెలిపారు. కంటి వెలుగు క్యాంప్ కు సరిపడు వసతి, సీటింగ్, మంచినీటి వసతి, విద్యుత్ సౌకర్యం కల్పించాలి, కంటి పరీక్ష కేంద్రం అందరికి అనువుగా ఉండేలా ప్రభత్వ భవనాలలో ఏర్పాటు చేయాలని తెలిపారు. జగిత్యాల నియోజక వర్గ శాసన సభ్యులు మాట్లాడుతూ ప్రపంచంలో నివారించదగ్గ అందత్వంలో యాభై శాతం, మన దేశంలోనే ఉన్నారు. అందువల్ల అందత్వ నివారణలో ఇది అత్యంత ముఖ్యమైన కార్యక్రమమని, అదే సమయం పాఠశాలలో విద్యార్థులకు ఆర్ బీకేఎస్ టీం ద్వారా పరీక్షలు చేయించితే బాగుంటుంది అని సూచించారు. జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కార్యక్రమాన్ని మరియు సన్నద్ధత గూర్చి వివరిస్తు, ప్రజా ప్రతిన్దుల సహాయ సహాకరాలను, అమూల్యమైన సూచనలను స్వీకరించడానికి సిద్దంగా ఉన్నామని ఈ కార్యక్రమాన్ని అందరం సమిష్ఠిగా విజయవంతం చేద్దాం అని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ దావ వసంత, కోరుట్ల నియోజక వర్గశాసన సభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జిల్లా గ్రందాలయ సంస్థ చైర్మెన్ డా. చంద్రశేఖర్ గౌడ్,డీసీఎమెస్ చైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి, జగిత్యాల మునిసిపల్ అధ్యక్షులు బోగ శ్రావణి, రాయికల్ మున్సిపల్ ఛైర్మన్ మొర హంమాండ్లు, మరియు వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్యాదికారులు, సిబ్బంది పాల్గన్నారు.

# మరోమారు ప్రమాదకర స్థాయికి కాలుష్యం

**కాలుష్యకారక వాహనాలపై నిషేధం**

**న్యూఢిల్లీ,జనవరి10(ప్రజామంటలు):** దేశ రాజధాని ఢిల్లీలో ప్రమాదకరస్థాయిలోకి వాయు కాలుష్యం చేరుకుంది. ఒకవైపు శీతల గాలులు, మరోవైపు పొగమంచు.. ఢిల్లీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. రాజధాని నగరం గ్యాస్ చాంబర్‌గా మారిపోయింది. వాయు కాలుష్యం మరోసారి ప్రమాదకరస్థాయిలో నమోదవుతోంది. ఊపిరి తీసుకోవడం కూడా కష్టంగా మారుతున్న నేపథ్యంలో.. ఢిల్లీలోని కేజ్రీవాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బిఎస్-3 పెట్రోల్, బిఎస్-4 డీజిల్ ఫోర్‌వీలర్లపై తాత్కాలిక నిషేధం విధించింది. మంగళవారం ఉదయం నుంచి ఆ నిర్ణయం అమల్లోకి వచ్చింది. ఇప్పటికే చుట్టుపక్కల రాష్ట్రాల్లో వ్యవసాయ వ్యర్థాలు తగులబెట్టకుండా చర్యలు తీసుకున్న ఢిల్లీ ప్రభుత్వం.. ఇప్పుడు కాలుష్యకారక వాహనాలపై తాత్కాలిక నిషేధం విధించింది. జనవరి ఫస్ట్ నుంచి ఢిల్లీలో విపరీతమైన వాతావరణ పరిస్థితులు ఉన్నాయి. గత తొమ్మిదేళ్లలో ఎన్నడూ లేనంత స్థాయికి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. ఆదివారం 1.9 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది.



జనవరి 18 నుండి 22 వరకు జరిగే సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని జనగామ జిల్లా వ్యాప్తంగా ఘనంగా సిఐటియు జెండా ఆవిష్కరణలు. పాల్గొన్న జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు, సిఐటియు జిల్లా పట్టణ నాయకులు జోగు ప్రకాష్, వడ్డేపల్లి బ్లెస్సింగ్ టన్ కే వెంకటేష్ కళ్యాణం లింగం, మల్లేష్ రాజ్, మహబూబ్ అలీ, కళ్లెపు కుమార్, జి. వినోద్ సాయికుమార్, గాడి శివ కళ్యాణ్, ఐద్వా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చీర రజిత, బూడిద అంజమ్మ.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సకాలంలో

# ఉచిత బియ్యం పంపిణీ చేయాలి

**ధర్మపురి జనవరి 10 (ప్రజామంటలు):** మండలంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఉచిత బియ్యం పంపిణీ మరియు అత్యోదయ కార్డులు నిరుపేదలకు పంపిణీ చేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తహాశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి స్థానిక కౌన్సిలర్లు మాట్లాడుతూ....



ప్రతి నెల ఒకటోవ తేదీన పంచాల్సిన బియ్యం ఇంత వరకు పంచకపోవడం అధికారుల నిర్లక్ష్యం, సంక్రాంతి పండగ సందర్భంగా ప్రజలకు ఇబ్బంది కలగకుండా సకాలంలో పంపిణీ చేయాలి. అలాగే కేంద్ర ప్రభుత్వం అంత్యోదయ అన్నయోజన భారత ప్రభుత్వం యొక్క ప్రాయోజిత కార్యక్రమం దారిద్ర్య రేఖకు దిగువన వున్న కుటుంబాలకు 35 కిలలో బియ్యం లేదా గోధుమలు సబ్సిడీ ధరలో ఇవ్వడం జరుగుతుంది. అటువంటి అంత్యోదయ కార్డులకు అర్హులైన ప్రజలు ధర్మపురి మండలంలో వేలాది మంది ఉండగా కేవలం పదుల సంఖ్యలో అంత్యోదయ కార్డులు డీలర్ కు ఒకటి చొప్పున ఇవ్వడం మిగతా వారిని విస్మరించడం సమంజసం కాదని అర్హులైన అందరికీ అందచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేముల నాగలక్ష్మి,సంగనబట్ల సంతోషి, జక్కు పద్మ, గరిగే అరుణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంగనబట్ల దినేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుంట సుధాకర్, యాదవ సంఘం మండల అధ్యక్షుడు సంగ నర్సింహులు, ముతినేని మల్లేశం, కసారపు బాలగౌడ్, సర్ద లక్ష్మణ్, రందేని మొగిలి, దాసరి పురుషోత్తం పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ నిర్మాణానికి

# స్థలం కోసం మంత్రికి వినతిపత్రం

**ధర్మపురి జనవరి 10 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను మర్యాదపూర్వంగా కలిసిన ఈ సందర్భంగా మంత్రి కి లయన్స్ క్లబ్ ద్వారా స్థాపించే వాటర్ ప్లాంట్ నిర్మాణానికి స్థలం మంజూరు కోసం మంత్రి కి క్లబ్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి



సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రామకృష్ణ, వినోద్ రావు, వెంకటేశ్వరరావు, సొల్ల భీమన్న, శంకరయ్య, మోహన్ రావు, సత్యనారాయణ, మరియు పలువురు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రాగి జావ పంపిణీ

**ఇబ్రహీంపట్నం జనవరి 10 (ప్రజామంటలు):** శ్రీ సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్, చిక్కబల్లాపూర్, కర్ణాటక వారు పంపిణి చేసిన "రాగి జావా" ను ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మండల విద్యాధికారి ఆనందరావు పంపిణి చేసారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఏ ఒక్క విద్యార్థి, ఎన్నడూ ఆకలితో పాఠశాలకు వెళ్ళకూడదు అనే ఆలోచనతో ఈ కార్యక్రమం ను చేపట్టిన శ్రీ సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ వారు అభినందనీయులని తెలిపారు. ఇప్పటి నుండి ప్రతిరోజు రాగి జావా



పంపిణీ కార్యక్రమం ఉంటుందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేమూరి లత సత్యనారాయణ, ఎంపీటీసీ తిమ్మని రాములు, ఎస్ఎంసి చైర్మన్ ఎం. రవీందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. సుభాష్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సంప్రదాయ రీతిలో

# అంగారక సంకట హర చతుర్థి

### ఈశాన్య గణపతికి ప్రత్యేక పూజలు

రామకిష్టయ్య సంగనభట్ల...

9440595494

కృష్ణ పక్ష చతుర్థిని సంకష్ట హర చతుర్థి అంటారు. వినాయకుని ఆరాధకులు సంకట వినాయక వ్రతం అనేది అత్యంత ప్రాముఖ్యమైన వ్రతంగా భావిస్తారు. ఆ రోజు అంతా ఉపవాసం వుండి సంకట గణేష పూజ సాయంకాలం జరిపి, చంద్రదర్శనం అయినాక వారి ఉపవాసంకు ముగింపు పలికి ఏదన్నా తింటారు. సంకట చతుర్థి ప్రాముఖ్యత భవిష్య పురాణంలోనూ నరసింహ పురాణంలోనూ చెప్పబడింది. సంకట చతుర్థి మహత్యం శ్రీ కృష్ణుడు యుధిష్టరునికి వివరించాడు. సంకట అంటే కష్టములు, ఇబ్బందులు, సమస్యలను హర అంటే హరించేది అని అర్థం. ఋగ్వేదంలో గణపతి వేదాలు, జ్ఞానములకు, కర్మిష్టులకు, సర్వవ్యాపక భక్తుల ప్రభువని సర్వగణాలకు అధిదేవతని, సర్వాహ్లాదకరుడని, సర్వులకు జ్యేష్టుడని, అధినాయకుడని, ఉత్తమ కీర్తి సంపన్నుడని కీర్తించబడ్డాడు. గణపత్యధర్వ శీర్షోపనిషత్తులో గణపతి సర్వవ్యాప్తమైన పరబ్రహ్మ స్వరూపమని సృష్టి స్థితి లయములకు కారకుడని, సర్వ కార్యములకు సృష్టికి కర్త హర్త అని ఆనందమయుడని చిన్మయుడని, లంబోదరుడని, శూర్ప కర్ణుడు రక్తం గుడిగా అభివర్ణించారు. అటువంటి గణపతి సంకటాలను దూరం చేసేవాడని సంకట హరుడుగా పూజించడం అనాదిగా వస్తున్నదే. సంకటహరుని పూజించడానికి కృష్ణ పక్ష చతుర్థి ప్రసిద్ధి. సంకట హర చతుర్థి గురించి శ్రీకృష్ణుడు, ధర్మ రాజుకు వివరించినట్లు పురాణ కథనం.

**సంకట హర చతుర్థి ప్రత్యేకత**

కృష్ణ పక్ష చతుర్థి సంకష్టహర, సంకటహర చతుర్థి అంటారు. ఈరోజు దినమంతా ఉపవాస ముండి, సాయంత్రం, నిశి పూజ, చంద్రదర్శనానంతరం భోజనాలు చేయడం, నిర్దేశిత ఆచారం. ఇలా చేస్తే సకల కష్టాలు, సంకటాలు తొలగి పోయి, సంకట నాశకుడైన విఘ్న నాయకుని కృపకు పాత్రులు, జన్మరాహిత్యం, మోక్షం సిద్ధించి, సప్త జన్మలు అవసరం లేకనే శాశ్వత గణేశ లోక ప్రాప్తి కలుగనున్నట్లు పురాణాలు వివరిస్తున్నాయి. తలపెట్టిన పనులకు విఘ్నాలు కలుగుతూ అశాంతి, మానసిక, శారీరిక రుగ్మతలు, రుణ బాధలు, అనేక కష్టాలు కలుగుతున్నప్పుడు దుష్టగ్రహ పీడన నివారణ కొరకై ప్రతి నెలా సంకష్టహర చవితి నాడు యథాశక్తి విఘ్నేశ్వరుని పూజలు జరపడం సంప్రదాయం. సంకట హర చతుర్థి నాడు కలశ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, మహా గణపతి అధర్వ శీర్ష పూజలు, అభిషేకం, అష్టోత్తర అర్చనలు, నివేదన, హారతి, మంత్రపుష్పం, నీరాజన, తీర్ధ ప్రసాద వితరణాది సాంప్రదాయక క్రతువులను నిర్వహించడం, భక్తుల గోత్రనామాదులతో ప్రత్యేక అర్చనలు, గణపతి ఉపనిషత్ యుక్త అభిషేకా దులను నిర్వహించు కోవడం, భక్తులు తమ స్వగృహాల లోనూ గణపతి పూజ లొనరించి రాత్రి చంద్ర దర్శనానంతరం అరగించడం సనాతన సంప్రదాయం. సంకష్ట చతుర్థి నాడు వినాయక వ్రతాచరణ ద్వారా కుజ దోష



సమస్యలు తొలగి పోగలవని, సంకటాలన్ని తొలిగి సఫలత లభించగలదని వరం ప్రసాదించారని పురాణాలు స్పష్టం చేస్తున్నాయి. ఈశాన్య గణపతికి ప్రత్యేక పూజలు మంగళవారం కృష్ణ పక్ష చతుర్థి వస్తే అంగారక సంకష్ట హర చతుర్థి అంటారు. ధర్మపురి క్షేత్రంలో శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన అనుబంధ దేవాలయమైన శ్రీరామ లింగేశ్వర ఆలయ సంబంధిత ఈశాన్య గణపతికి మంగళవారం " అంగారక సంకటహర చతుర్థి" సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి ఉపనిషత్తులతో అబిషేకం హరతి మంత్రపుష్పం కార్యక్రమంలు నిర్వహించగా, కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, వేదపండితులు పాలెపు ప్రవీణ్ శర్మ, ముత్యాల శర్మ, స్థానిక వేదపండితులు మధు రామశర్మ , అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్, రాజగోపాల్, పునరుద్దరణ కమిటీ చైర్మన్ ఇందారపు రామయ్య, సభ్యులు అక్కనపల్లి సురేందర్, గందె పద్మ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

## బెంగుళూరులో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల జాతీయ మహాసభకు

# జనగామ జిల్లా నుండి భారీగా తరలిన శ్రేణులు

**జనగామ జనవరి 10 (ప్రజామంటలు):** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్దత సాధన కోసం జాతీయ స్థాయిలో ఉద్యమానికి శ్రీకారం చుట్టడంలో భాగంగా బెంగుళూరులోని వసంత్ నగర్ లో గల అంబేద్కర్ భవన్ లో 11న జరిగే ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల జాతీయ మహాసభకు జనగామ జిల్లా నుండి భారీ సంఖ్యలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ శ్రేణులు వివిధ ట్రైన్లలో తరలి వెళ్లారు. ఎం.ఎస్.ఎఫ్. జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, ఎం.ఆర్.పి.ఎస్ జనగామ జిల్లా కన్వీనర్ పైసా రాజశేఖర్ మాదిగ సారథ్యంలో జనగామ జిల్లా కేంద్రం నుండీ కాచిగూడ రైల్వే స్టేషన్ కు చేరుకొని అక్కడి నుండి మైసూర్ సూపర్ఫాస్ట్ ఎక్స్ప్రెస్, హైదరబాద్ యశ్వంతపూర్ స్పెషల్ ట్రైన్ల ద్వారా మందకృష్ణ మాదిగ పిలుపునందుకొని అధిక సంఖ్యలో బెంగళూరుకు తరలివెళ్ళారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....




మాదిగ జాతి 28 సంవత్సరాలుగా రాజీలేని పోరాటం కొనసాగిస్తున్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం ప్రతిపక్షాలకు నిజాయితీ లేకపోవడం వల్లనే సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని మండిపడ్డారు. విద్యా, ఉద్యోగ, సంక్షేమ రంగాల్లో న్యాయబద్ధమైన వాటా మాదిగ, మాదిగ ఉపకులాలకు దక్కాలంటే ఏబిసిడి వర్గీకరణ జరగాల్సిందేనని బిజెపి ఇచ్చిన మాటకు కట్టుబడి రానున్న ఫిబ్రవరి పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. బెంగళూరుకు బయలుదేరిన వారిలో ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ ఇనుముల అనిల్ మాదిగ, జనగామ మండల కన్వీనర్ పాలమాకుల శ్రావణ్ కుమార్ మాదిగ, కంతి రాము మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ నేతలు గట్టగల్ల బాబు మాదిగ, పొట్టి రమేశ్ మాదిగ, పొట్టి మనోజ్ మాదిగ, కర్రె కమలాకర్ మాదిగ, మారపాక సాయి శివ, బందారపు కరుణాకర్ మాదిగ, ప్రశాంత్ మాదిగ, సంపత్ మాదిగ, గంపల రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌ని

# సస్పెండ్ చేయాలని సిపియం ధర్నా

**జనగామ జనవరి 10 (ప్రజామంటలు):** జనగామ జిల్లా జఫర్ ఘడ్ మేజర్ గ్రామ పంచాయతీలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ చేయించాలని వికలాంగులైన జఫర్ ఘడ్ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు, సిపియం జిల్లా నాయకత్వం కలిసి వినతిపత్రం ఇచ్చేందుకు జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్లు వెళ్లిన వారిపై దురుసుగా ప్రవర్తించి, అనుచిత వ్యాఖ్యలు చేసిన జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ని సస్పెండ్ చేయాలని, సిపియం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సిపియం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ చేసిన అనుచిత వాక్యలను నిరసిస్తూ గంట సేపు జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొని అదనపు కలెక్టర్ ను సస్పెండ్ చేయాలంటూ నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ శివలింగయ్యకు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోట్ల శేఖర్, పార్టీ సీనియర్ నాయకులు బోట్ల శ్రీనివాస్, సిపియం పార్టీ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు పోత్కనూరి ఉపేందర్, బోడ నరేందర్, ఎన్పిఆర్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాముకుంట్ల చందు, బిట్ల గణేష్,




ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దడిగె సందీప్, ధర్మభిక్షం, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దూసరి నాగరాజు, గిరిజన సంఘం జిల్లా నాయకులు అజ్మీరా సురేష్, తేజావత్ గణేష్, పార్టీ పట్టణ నాయకులు కళ్యాణ లింగం, చిర్ర లలిత, పార్టీ నాయకులు ఎం.డి మైబెల్లి, ఎం.డి మునీర్, చిదీరాల ఉపేందర్, చింతకింది భరత్, కళ్లెపు కుమార్, అన్వర్, ఆర్. శ్రీనివాస్, బి. అంజమ్మ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ నియోజకవర్గ తుది ఓటర్ జాబితాను తుది జనగామ శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి అందజేసిన జనగామ జిల్లా దిశ కమిటీ సభ్యులు రావెల రవి. పాల్గొన్న ముత్తిరెడ్డి పీఏ భానుచందర్, మీడియా ఇంచార్జ్ లెనిన్.



## మహిళల కోసం పత్రిక రంగం వారి

# కృషి అభినందనీయం

### జగిత్యాల జడ్పీ, మున్సిపల్ చైర్పర్సన్ లు

**జగిత్యాల 10 జనవరి (ప్రజామంటలు):** మహిళల అభివృద్ధి కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం పత్రిక రంగం, పాత్రికేయులు విశేషంగా కృషి చేస్తున్నారని, కేవలం వార్త అంశాలే కాకుండా



సామాజిక కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు చేయడం అభినందనీయమని జగిత్యాల పట్టణ చైర్మన్ బోగ శ్రావణి ప్రవీణ్ అన్నారు. ఈరోజు ఎబిన్ ఆంధ్రజ్యోతి వారు సూర్య గ్లోబల్ పాఠశాల ఆవరణలో మహిళలకు ముగ్గుల పోటీ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సంక్రాంతి పండుగ సందర్భంగా ఎబిన్ వారు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం, అలాగే తెలంగాణ సంస్కృతి ఉట్టి పడేలా చుక్కల ముగ్గులతో ఆనాటి పాత పద్దతుల తో ముగ్గులు వేయించడం అనే మంచి కాన్సెప్ట్ గా నేటి తరానికి తెలిసేలా చేయడం సంతోషించదగ్గ విషయం అని, బహుమతులు కూడా పెద్ద మొత్తంలో ప్రోత్సాహించడం గొప్ప విషయం అని అన్నారు. పాత్రికేయ రంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముత్యాల ముగ్గుల పోటీ లో పాల్గొన్న విజేతలకు బహుమతులు ప్రధానం జిల్లా జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ తో కలిసి ప్రధానం చేశారు. ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ముక్క వేణుగోపాల్, సూర్య గ్లోబల్ పాఠశాల కరస్పాండెంట్ రజితశ్రీధర్ రావు, జ్యోతి, మానస విద్యాసంస్థల కరెస్పాండెంట్స్ హరిచరణ్ రావు, మౌనికరావు, డా. ఒడ్నాల రజిత, మారు విజయలక్ష్మి, ఆంధ్రజ్యోతి జిల్లాలోని మండల పాత్రికేయ బృందం, మహిళలు, యువతులు తదితరులు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ గురుకుల డిగ్రీ కళాశాల జగిత్యాల

# క్యాలండర్‌ను ఆవిష్కరించిన మంత్రి ఈశ్వర్

**జగిత్యాల జనవరి 10 (ప్రజామంటలు):** తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకుల డిగ్రీ కళాశాల జగిత్యాల 2023 అడ్మిషన్ల క్యాలండర్ ను ఆవిష్కరించిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే లు డా. సంజయ్ కుమార్, విద్యాసాగర్ రావు, జెడ్పీ చైర్



పర్సన్ దావ వసంత సురేష్, లైబ్రరీ ఛైర్మెన్ డా. చంద్రశేఖర్ గౌడ్, కలెక్టర్ జి రవి, మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్. ఈ సందర్భంగా జనవరి 5 నుండి ఫిబ్రవరి 5 వరకు ఆన్లైన్ లో అడ్మిషన్ లు అందుబాటు లో ఉంటాయని విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు బి.ఎస్. లత, మంద మకరంద్, ప్రిన్సిపల్ గోలి శ్రీలత, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## సండ్రాల్లపల్లి

# ప్రాథమిక పాఠశాలలో ముగ్గుల పోటీలు

**కొడిమ్యాల జనవరి 10 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కోడిమ్యాల మండలం లోని తిరుమలాపూర్ అనుబంధ గ్రామం సంద్రాల్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఏనుగు ఆదిరెడ్డి ఆద్వర్యంలో సంక్రాంతి పండుగ, వివేకానంద జయంతి ని పురస్కరించుకుని ముందస్తు ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అందంగా, ఆకర్షణీయం గా ముగ్గులు వేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఏనుగు ఆదిరెడ్డి మాట్లాడుతూ.... సంక్రాంతి పండుగకు ఎంతో ఆకర్షీయంగా




మహిళలు ముగ్గులు వేస్తారని, పండుగలు, సంస్కృతి, సాంప్రదాయాలు అందరూ కాపాడుకోవాలని, అలాగే యువతకు ఆదర్శం వివేకానందుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏనుగు ఆదిరెడ్డి, నాయకులు పెంకాసుల మల్లయ్య, ఉపాధ్యాయులు స్వర్ణ, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



టెన్త్ పరీక్షలో చాయిస్ ప్రశ్నలు పెంచాలని, వ్యాసరూప ప్రశ్నలు సెక్షన్లు వారిగా చేసి పరీక్షలు రోజు విడిచి రోజు నిర్వహించాలని ఎస్.ఎఫ్.ఐ. జనగామ జిల్లా అధ్యక్షులు సందీప్, కార్యదర్శి ధర్మభిక్షం అధ్వర్యంలో జనగామ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.

# పరస్పర విమర్శలతో సమస్యలు పక్కదారి!

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బిజెపి రాజకీయాలు కేవలం అధికారమే లక్ష్యంగా సాగుతున్నాయి. ప్రధాని మోడీ పర్యటనకూడా కేవలం తెలంగాణలో అధికారమే లక్ష్యంగా సాగుతుందనడంలో సందేహం లేదు. తెలంగాణలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ఇప్పుడే చేపట్టడం వెనక ఎన్నికల సంక్షేమం దాగివుంది. విభజన సమస్యలపై మెల్లగా దాటవేస్తూ వచ్చిన బిజెపి పాలకులు ఇప్పుడా సమస్యలను కనుమరుగు చేసే పనిలో ఉన్నారు. దీనికిముందు విశాఖ ఉక్కును ప్రైవేటీకరణతో ప్రజల దృష్టిని మరల్చారు. అలాగే పోలవరంను మరింత జటిలంగాను..ఆలస్యంగానూ చేస్తున్నారు. నిధుల విడులలో జాప్యం చేస్తున్నారు. కావాలనే సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నాల్లో పూర్తిగా సఫలం అయ్యారు. ఈ క్రమంలో సిఎం జగన్ కూడా వాటిని పట్టించుకోకుండా తన మానాన తాను పాలన చేసుకుంటూ పోతున్నారు. మళ్లీ అధికారంలోకి రావడ మే లక్ష్యంగా తన ప్రణాళికను అముల చేస్తున్నారు. ఇకపోతే తెలంగాణలో కూడా విమర్శల స్థాయిని బిజెపి పెంచింది. వీటికి దీటుగా అధికార బిఆర్ఎస్ నేతలు కూడా విమర్శల దాడిని పెంచారు. దీంతో తెలంగాణలో నిత్యం పరస్పర విమర్శలు చేసుకుంటున్నారు. దేనిపైనా ఇరు పార్టీల నేతలు స్పష్టత ఇవ్వడం లేదు. కేంద్రస్థాయి నాయకులు వచ్చి చేస్తున్న విమర్శలు కూడా దారుణంగా ఉంటున్నాయి. కెసిఆర్‌ను జైల్లో పెడతామని అంటున్న వారి ప్రకటనలు దారుణం కాకపోతే మరోటి కాదు. కెసిఆర్ ఏం తప్పుచేశాడని జైల్లో పెడతామని అంటున్నారో చెప్పాలి. బిజెపి నేలవిడిచి సాముచేస్తున్న తీరు ప్రజలకు కూడా ఏవగింపుగా కనిపిస్తోంది. ఏమీ చేయకుండానే ప్రజలు బిజెపికి పట్టం కట్టాలన్న దూకుడులో నేతలు ఉన్నారు. దూకుడు తో రాజకీయ ప్రాబల్యం పెంచుకునే ప్రయత్నాల్లో ఉన్నారే తప్ప ప్రజలకు మేలు చేసే ఆలోచనలో బిజెపి నేతలు లేరు. నిజానికి మోడీ చేసిన దానికన్నా మెరుగైన పనులనే తెలంగాణలో సిఎం కెసిఆర్ చేశారు. మోడీ కూడా ఇలాంటి పనులు చేసివుండరు. కెసిఆర్ తప్పులు చేసివుంటే వాటిని ప్రజల ముందుంచాలి. ప్రజలతో చర్చించాలి. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లాలి. అంతేగాని ఇలా బెదిరింపు రాజకీయాలు చేయడం సరికాదు. ఎపిలో కూడా చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారు. జిన్నా టవర్ పేరు మార్చాలన్నది పెద్ద సమస్యగా చూపి ఆందోళన చేసి భంగపడ్డారు. అక్కడ రాజధాని అమరావతి సమస్య, విశాఖ స్టీల్ అమ్మకం తదితర విషయాలను పక్కన పెట్టడం తలదించుకోవాలి. ఎన్నికల సమయం లో మోడీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఒక్కటయినా అమల య్యాయా లేదా అన్నది తెలుగు రాష్ట్రాల బిజెపి నేతలు స్పష్టం చేయాలి. విమర్శలు చేసేముందు మనమేం చేశామో ఆత్మవిమర్శ చేసుకోవాలి. బిజెపి నేతలు ప్రేలాపనలు మాని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఒక్క హామీని కూడా నెరవేర్చడం లేదు. కనీసం నీటివాటాల పంచాయితీలను తెంపే విషయంలో కూడా



తగిన చొరవ లేదు. బిజెపి చేస్తున్న రాజకీయాల వల్ల దేశానికే కాదు తెలుగు రాష్ట్రాలకు కూడా ఒరిగిందేమీ లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో విభజన తరవాత చిన్నచిన్న సమస్యలను కూడా పట్టించుకోవడం లేదు. సమస్యల చిట్టా పట్టుకుని ఉభయ తెలుగు రాష్ట్రాల సిఎంలు, మంత్రులు కేంద్రం దగ్గరికి వెళితే కనీసం పరిష్కరించే చొరవ కూడా ప్రధాని మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం చూపడం లేదు. రాష్ట్రాలను చిన్నచూపు చూడడం.. విపక్ష సిఎంలను పట్టించుకోక పోవడం...చూస్తున్నాం. ఇది నిరంకుశ విధా నాలకు తార్కాణంగా చూడాలి. నిజానికి దేశంలో ఏ ప్రాంతంలో అయినా ఏదైనా అభివృద్ధి కార్యక్రమం చేపడితే అది దేశ అభివృద్ధిలో భాగంగానే చూడాలి. కానీ ఇలాంటి మంచి పనుల విషయంలో కూడా బిజెపి ముందుకు రావడంలేదు. ప్రజాస్వామ్యంలో ప్రజలను ప్రభుత్వాలను అనుసంధానం చేసే బృహత్తర బాధ్యత కేంద్రంపై ఉంది. మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత వీటిని పట్టించుకోవడం లేదు. నోట్లరద్దుతో దేశం ఎంతగా నష్టపోయిందో ఇప్పటికీ దాని పర్యవసానాలు చూస్తున్నాం. జిఎస్టీ తో ఇష్టం వచ్చినట్లుగా వాతలు పెడుతూ ఆదాయం పెరిగిందని మోడీ చంకలు గుద్దుకుంటున్నారు. నూలు పై జిఎస్‌టిని 5 శాతం నుంచి 12 శాతానికి పెంచాలని గత సెప్టెంబర్ లో జిఎస్‌టి మండలి తీసుకొన్న నిర్ణయాన్ని వాయిదా వేసుకున్నారు. చేనేత కార్మికులు విశేషంగా ఉన్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, గుజరాత్,పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు ఒత్తిడి కల్పించినా పెడచెవిన పెట్టారు. తెలంగాణ రాష్ట్ర విభజన సమయాన కేంద్రం ఇచ్చిన హామీలన్ని వెంటనే అమలు చేయాలని, రాష్ట్ర అభివృద్ధి పట్ల బీజేపీ రాజకీయం మానుకోవాలని పదేపదే చేస్తున్న విజ్ఞప్తులను పక్కన పెట్టి చేస్తున్న దుందుడుకు రాజకీయాల కారణంగా బిజెపిని నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని గుర్తిస్తే మంచిది. కేంద్ర ప్రభుత్వం ముమ్మాటికీ తెలుగు రాష్ట్రాల అభివృద్ధి పట్ల వివక్షత చూపుతుందనడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని చెప్పి ఇంత వరకు అమలుకు నోచుకోలేదు. రాష్ట్రంలో బీజేపీని అణచడానికి సీఎం కేసీఆర్ కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారన్న బిజెపి నేతల ఆరోపణలు దుర్మార్గంగా ఉన్నాయి. కేసీఆర్ నిజాం, ఔరంగజేబు వారసత్వాన్ని కొనసాగిస్తున్నారని విమర్శించడం ద్వారా ప్రజల సానుభూతిని కొట్టేయాలని చూస్తున్నారు. రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తోందంటున్న వారు కేంద్రంలో మోడీ అనుసరిస్తున్న విధానాలు ఎలా ఉన్నాయో చెప్పాలి. సాగుచట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఆందోళనలకు దిగితే వారిని ఎలా అణచివేశారో చెప్పాలి. నిజానికి మోడీ తీరువల్లనే ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతోంది. కేసీఆర్ నియంతలా వ్యవహరిస్తు న్నారని చేస్తున్న ఆరోపణలకు ముందు మోడీ నిరంకుశంపై చర్చ చేయాలి. కేసీఆర్‌ను గద్దె దించేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారని పదేపదే చెప్పి సానుభూతి పొందడం తప్ప మోడీ గొప్పల గురించి చెబితే ప్రజలు తగు సమాధానం ఇస్తారు. 2023 ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని అంటున్న వారు తెలంగాణ,ఎపిలకు చేసిన గొప్ప పనులేమిటో చెప్పాలి. కేసీఆర్‌ది కుటుంబ పార్టీ అంటున్న వారు మోడీ,షాలది ఏ పార్టీయో చెప్పాలి. వారిది ఆదానీ, అంబానీల పార్టీయా చెప్పాలి. దేశాన్ని దోచుకుని పారిపోయిన విజయ్ మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారితో ఉన్న సంబంధాలపై బీజేపీ ప్రజలకు సమాధా నం ఇవ్వాలి. దేశంలో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయకుండా, ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను అమ్మకానికి పెట్టి, నిరుద్యోగులను మోసం చేస్తున్నది నిజం కాదా తేల్చాలి. రాష్ట్రంలో కేసీఆర్ పాలనను చూసి ఎంతో నేర్చుకోవలసి ఉంది. కేసీఆర్ పెద్ద అవినీతిపరుడు, దగాకోరు అంటూ తీవ్ర స్థాయిలో మాట్లాడుతున్న బండి సంజయ్ తెలంగాణకు ఏం చేశారో చెప్పరు. దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యింది. ప్రజలకు తినడానికే ఇబ్బందిగా మారింది. చిన్నిచిన్న సంస్థలు మూతపడ్డాయి. రైతులకు గిట్టుబాటు ధరలు రావండ లేదు. నిరుద్యోగం పెరిగింది. ఈ సమస్యలపై ముందు బిజెపి సమాధానం చెబితే బాగుంటుంది.

## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం




"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్

## సంతోషం

ఒక తోటలో పక్కపక్కనే రెండు మామిడి చెట్లు ఉన్నాయి. ఒక మామిడి చెట్టు పండ్లు చాలా తియ్యగా ఉంటాయి. ఇంకో మామిడి చెట్టు పండ్లు పుల్లగా ఉంటాయి. వేసవికాలం వచ్చింది. రెండు చెట్లు చక్కగా పూతకు



వచ్చాయి. పిందెలు వేసాయి. కాయలు చక్కగా అయ్యాయి. ఆ తోట దారిలో వెళ్లే బాటసారులు తీయని మామిడి చెట్టు కాయలు ను, రాళ్లతో కొట్టి, కింద పడితే తీసుకునీ తినేవారు. ఆహా! ఏమి రుచి అని అనుకునేవారు. పుల్లని చెట్టు కాయలు ఎవరు కొట్టే వారు కాదు. ఎందుకంటే ఆ కాయలు తిన్న నోరంతా పులిసి పోతుంది కాబట్టి.

పుల్లని మామిడి చెట్టు, తియ్యని మామిడి చెట్టుతో"చూసావా! ఈ దారిన వెళ్లే ప్రతి ఒక్కరూ నీ పై రాళ్లు రువ్వి కాయలు కొడతారు. ప్రతిరోజు నీకు దెబ్బలే. నాకు మాత్రం అటువంటి సమస్య లేదు. హాయిగా ఉంటుంది. నన్ను ఎవరు ముట్టుకోరు కూడా."అని అంది. అప్పుడు తియ్యని మామిడి చెట్టు చిరునవ్వుతో"నేను కాస్త రాళ్ల దెబ్బలు తిన్నా, నా కాయలు తిన్నవారు ఆహా ఏమి తీయగా ఉన్నాయంటూ, నన్ను ప్రశంసిస్తూ ఆనందంగా కాయలు తింటారు. వారు ఆనందంగా నా కాయలు తినడం నాకు చాలా సంతోషాన్నిస్తోంది. అంతవరకు నేను తిన్న దెబ్బలు మరచిపోతాను. అందరికీ ఉపయోగపడి నప్పుడు, కాస్త మనం కష్టాలు పడిన అవన్నీ మర్చిపోతాం, వారి కళ్ళల్లో ఆనందం చూసి మనకు కూడా ఆనందం కలుగుతుంది, అందుకే నేను ఎప్పుడూ బాధపడను"అని చెప్పింది.

అప్పుడు పుల్ల మామిడి చెట్టు"నువ్వు అన్నది నిజమే!, పదిమందికి ఆనందం పంచే జీవితమే గొప్పది"అని ఒప్పుకుంది

–మొర్రి గోపి, కవిటి
శ్రీకాకుళం, 8897882202

## పట్టుదల

రాము మూడవ తరగతి చదువుతున్నాడు. వారిది నిరుపేద కుటుంబము. రాము చిన్నప్పుడే తండ్రి చనిపోవడంతో తల్లి రమణమ్మ కూలి పని చేసి కుటుంబాన్ని పోషిస్తుంది.తల్లి పడుతున్న కష్టాన్ని చూసి రాము చాలా బాధ పడేవాడు. ఎలాగైనా కష్టపడి చదివి అమ్మను బాగా చూసుకోవాలి అని మనసులో అనుకునేవాడు. అనుకోకుండా రాముకు పోలియో వ్యాధి వచ్చింది. రెండు కాళ్ళు చచ్చుబడిపోయాయి. అప్పు చేసి వైద్యం చేయించినా ఫలితం లేకపోయింది. రాము కదలలేని పరిస్థితి ఏర్పడింది. పాఠశాలకు చాలా రోజులు వెళ్ళలేకపోయాడు. 'పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు 'అన్న తెలుగు మాష్టారు మాటలు గుర్తుకు వచ్చాయి. ఎలాగైనా పాఠశాలకు వెళ్ళి చదువుకొని ఉన్నత స్థానంలో నిలవాలని అనుకున్నాడు.

డాక్టర్ సలహాతో ఊతకర్రల సహాయంతో పాఠశాలకు వెళ్ళడం మొదలుపెట్టాడు. బాగా చదివి ప్రతి సంవత్సరం వార్షిక పరీక్షలులో ప్రథమ స్థానంలో నిలిచాడు. రాము పట్టుదల చూసి పాఠశాల ఉపాధ్యాయులంతా కలిసి మూడు చక్రాల బండి కొనిచ్చారు. రాము మరింత ఉత్సాహంతో చదివి పదవ తరగతి లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచాడు. తన తల్లికి, పాఠశాలకు పేరు తెచ్చాడు. జిల్లా విద్యాశాఖాధికారి కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాము ఉన్నత చదువులుకు కావలసిన ఉపకారవేతనం కలెక్టర్ గారు ప్రత్యేకంగా మంజూరు చేసారు.




రాము తన ప్రతిభతో బాగా చదివి వైద్యవిద్యను అభ్యసించి మంచి గుండె వైద్య నిపుణుడుగా స్థిరపడ్డాడు. తల్లిని బాగా చూసుకొనేవాడు. ఆ పట్టణంలో పోలియోతో బాధపడే విద్యార్థులు ఉచితంగా మూడు చక్రాల కుర్చీలు పంపిణీ చేసి వారు ఉత్సాహంగా చదువుకొనే ఏర్పాటు చేశాడు. ఎంతోమంది నిరుపేద పిల్లలు ఉన్నత చదువులు చదివటానికి తోడ్పడి మంచి స్థాయిలో నిలవటానికి తోడ్పడ్డాడు. అంతేకాదు వారంలో మూడు రోజులు పాటు నిరుపేదలకు ఉచిత వైద్యం చేసి పేదల డాక్టర్ గా పేరు తెచ్చుకున్నాడు.

– రావిపల్లి వాసుదేవరావు
పార్వతీపురం, 9441713136.

## ఆహారాన్ని శక్తిగా మార్చే హార్మోన్ ఇన్సులిన్

### జనవరి 11- చక్కెర వ్యాధి రోగులకు మొదటిసారి ఇన్సులిన్ని ఇచ్చిన దినం

మధుమేహం, చక్కెర వ్యాధి...డయాబెటిస్ అని కూడా అనబడే ఈ వ్యాధి, ఇన్సులిన్ హార్మోన్ స్థాయి తగ్గడం వల్ల కలిగే అనియంత్రిత మెటబాలిజం, రక్తంలో అధిక గ్లూకోజ్ స్థాయి వంటి లక్షణాలతో కూడిన ఒక రుగ్మత. కణాలు మరియు కణజాలాలు శక్తిని ఎలా గ్రహిస్తాయో అలాగే కొవ్వులు, ప్రోటీన్ల విచ్ఛిన్నతను నియంత్రించే కీలకమైన హార్మోన్ ఇన్సులిన్. ఇన్సులిన్ అనేది క్లోమం యొక్క బీటా కణాల ద్వారా స్రవించే హార్మోన్, ఇది రక్తం నుండి గ్లూకోజ్‌ను శక్తి కోసం శరీర కణాలలోకి తరలించడానికి సహాయ పడుతుంది. 20 వ శతాబ్దం ఆరంభం నుండి,




వైద్యులు ఇన్సులిన్‌ను వేరుచేసి ఇంజెక్షన్ రూపంలో అందించ గలిగారు. దీనిని డయాబెటిస్‌కు విజయ వంతంగా చికిత్స చేయడానికి ఉపయోగించ వచ్చని కనుగొన్నారు. అప్పటి నుండి, డయాబెటిస్ ఉన్నవారి వివిధ అవసరాలను తీర్చడానికి అనేక రకాల ఇన్సులిన్లను అభివృద్ధి చేశారు.

జనవరి 11, 1922 న , టొరంటో జనరల్ హాస్పిటల్‌లో చనిపోతున్న 14 ఏళ్ల డయాబెటిస్ రోగి లియోనార్డ్ థాంప్సన్‌కు మొదటి సారి ఇన్సులిన్ ఇంజెక్షన్ ఇచ్చారు.

వేదకాలంలో మధుమేహ ప్రస్తావన ఉంది. ఆ కాలంలో మధుమేహాన్ని అశ్రవ అనే పేరుతో గుర్తించారు.ఈ వ్యాధి ఎలా వస్తుంది వ్యాధి లక్షణాలు ఏమిటి అని చరక సంహిత , శుశ్రవసంహిత , నాగబట్ట గ్రంథాలలో వర్ణించ బడింది. క్రీస్తుశకానికి వెయ్యి సంవత్సరాల క్రిందట ఈ వ్యాధి వర్ణన ఉంది. యజ్ఞాలలో సమయాలలో దేవతలకు సమర్పించబడే హవిస్సును భుజించడం వలన ఈవ్యాధి వచ్చినట్లు వర్ణించ బడింది. దక్షప్రజాపతి చేసిన యజ్ఞంలో హవిస్సు భుజించడం వలన ఈ వ్యాధి వచ్చినట్లు ప్రస్తావన ఉంది. క్రీస్తు శకం ఆరవ శతాబ్దంలో అష్టాంగ హృదయ అనే గ్రంథంలో మధుమేహం అనే పదం వాడబడింది. తేనెను మధువు అని అంటారు కనుక ఈ వ్యాధిగ్రస్థుల మూత్రం తేనెరంగు ఉంటుందని దీనికి ఈ పేరు వచ్చిందని భావన.1400 సంవత్సరాల క్రితమే ఈ వ్యాధికి పథ్యం, ఔషధం, వ్యాయామంతో క్రమపరచ వచ్చని పేర్కొన్నారు. దాదాపు ఇప్పటికీ అనుసరిస్తున్న విధానం అదే కావడం గమనార్హం.

మధుమేహం యొక్క లక్షణాలలో సాంప్రదాయిక త్రయంగా అతిగా మూత్రం రావడం, దాహం వేయడం, అతిగా ఆకలి వేయడం అను వాటిని చెప్పుతారు.

వంశపారంపర్యంగా మధుమేహం వచ్చే అవకాశం ఉంది. శారీరక శ్రమ పూర్తిగా లోపించడం, గంటల తరబడి కూర్చోని ఉండటం, పోషకపదార్థాలు సరిగా లేని ఆహారం, వేపుడు కూరలు, అధికంగా కొవ్వు ఉండే పదార్థాలు, మాంసాహారం, బేకరీ పదార్థాలు, నిల్వ ఉండే పచ్చళ్ళు, తీపి పదార్థాలు, కొన్ని రకాల మందుల దుష్ఫరిణామాలు ఈ వ్యాధికి కారణం. అతిగా పాలుత్రాగడం, పాల ఉత్పత్తులు భుజించడం, అతిగా చక్కెర ఉపయోగించడం, చక్కెర రసాలు త్రాగడం,

క్రొత్తగా పండిన ధాన్యాలను వంటలలో వాడడం, తాజాగా చేసిన సురను (మధువును) సేవించడం, అతిగా నిద్ర పోవడం, శరీర శ్రమ కావలసి నంత చేయక పోవడం, మానసిక ఆందోళన, భారీ కాయం, అహారపు అలవాట్లు, ముందుగా తిన్నది జీర్ణంకాక ముందే తిరిగి భుజించడం, ఆకలి లేకున్నా ఆహారం తీసుకోవడం, అతిగా ఆహారం తీసుకోవడం లాంటి కారణాలతో మధుమేహం వచ్చే అవకాశం ఉంటుంది.

ప్రధానంగా తీపి పదార్థాలు, ఐస్‌క్రీములు మానుకోవాలి. రోజు మామూలుగా తీసుకునే ఆహార పదార్థాల మోతాదును, నూనె పదార్థాలు కూడా బాగా తగ్గించాలి.

పాదరక్షలు లేకుండా నడవ కూడదు. పొగతాగడం పూర్తిగా మానుకోవాలి.మానసిక ఒత్తిళ్లను తగ్గించుకోవాలి. కొలెస్ట్రాల్ అధికంగా ఉండే కొవ్వు ఉన్న మాంసం, గుడ్లు తినడం మానుకోవాలి. రోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి. తద్వారా శరీరం బరువు పెరగకుండా చూసుకోవాలి.

భోజనానికి అరగంట ముందు మాత్రలు వేసుకోవాలి. ప్రతి రోజూ ఒక నిర్ణీత సమయంలోనే భోజనం చేయాలి. ఇన్సులిన్ వేసుకోవడంలోనూ కాల నియమాన్ని పాటించాలి. అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ పరీక్షలు, అలాగే కళ్లు, కిడ్నీ పరీక్షలు కూడా డాక్టర్ సలహా మేరకు చేయించుకోవాలి. గుండె నొప్పి ఉన్నా లేకపోయినా ప్రతి ఏటా ఇసిజి, ట్రెడ్‌మిల్ పరీక్షలు చేయించుకోవడం అవసరం.

ఇన్సులిన్...మధుమేహం

10 ఏళ్ల కంటే మించి ఉన్నా, వయసు 65 ఏళ్ల కన్నా ఎక్కువగా ఉన్నా, రక్తంలో గ్లూకోజు పరగడుపున 250 కంటే ఎక్కువ, తిన్న తర్వాత రెండు గంటలకు 500 కంటే ఎక్కువ, హెచ్‌బీఏ1సీ 10 కంటే ఎక్కువ, ట్రైగ్లిజరైడ్లు 600 కంటే ఎక్కువ ఉన్నవాళ్లు ఇన్సులిన్ తీసుకోవటం మేలు.



–ఆర్కె సంగనభట్ల
9440595494

మధుమేహం (షుగర్ వ్యాధి) వ్యాధి నియంత్రణకోసం కృత్రిమ ఇన్సులిన్‌ను కనుగొన్న శాస్త్రవేత్త ఫ్రెడరిక్ బాంటింగ్ గౌరవార్థం ఆయన పుట్టినరోజు నవంబరు 14న ప్రపంచ మధుమేహ దినోత్సవం నిర్వహించ బడుతుంది. రక్తంలో చక్కెర మరియు శక్తి శోషణను నియంత్రించడానికి ఇన్సులిన్ ఒక ముఖ్యమైన హార్మోన్. ఇన్సులిన్ సమతుల్యత రక్తంలో చక్కెర మరియు శరీరంలోని అనేక ప్రక్రియలను నియంత్రిస్తుంది. ఇన్సులిన్ అనేది జీర్ణ రసాలను తయారు చేసే క్లోమము (ప్యాంక్రియాస్) గ్రంథి చేత సృష్టించబడిన హార్మోన్. ఇది రక్త ప్రవాహంలో గ్లూకోజ్ మొత్తాన్ని ఏ క్షణంలోనైనా నియంత్రిస్తుంది. ఇది కాలేయం, కొవ్వు మరియు కండరాలలో గ్లూకోజ్ నిల్వ చేయడానికి కూడా సహాయ పడుతుంది. శరీరం యొక్క కార్బోహైడ్రేట్లు, కొవ్వులు, ప్రోటీన్ల జీవక్రియను నియంత్రిస్తుంది. సరైన ఇన్సులిన్ పనితీరు లేకుండా, శరీరం, కండరాలలో లేదా కాలేయంలో గ్లూకోజ్‌ను నిల్వ చేయదు.

## అడవుల రక్షణలో అధికారులకు సవాళ్లు

సిఎం కెసిఆర్ ఓ వైపు హరితహారం, మరోవైపు అడవుల రక్షణకు గట్టి చర్యలు తీసుకుంటున్నా క్షేత్రస్థాయిలో మాత్రం అధికారులు గట్టి చర్యలు తీసుకోవడం లేదన్న అపవాదు ఉంది. అడవులు విస్తరించి ఉన్న జిల్లాల నుంచి విలువైన కలప అక్రమంగా రవాణా అవుతూనే ఉంది. ఏదో ఒక మార్గంలో పెద్ద ఎత్తున కలప అక్రమంగా రవాణా చేస్తున్నారు. అడ్డుకునేందుకు వెళ్తున్న అటవీ సిబ్బందిపై ఎదురు దాడులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలు ఉన్ఆనయి. పోడును



అడ్డుకునేందుకు వెళ్లినా దాడులు చేస్తున్నారు. స్థానికంగానే తిష్ట వేసిన కొందరు కలప రవాణానే జీననాధారంగా మార్చుకుంటున్నారు. అడవులను కాపాడేందుకు ప్రభుత్వం ఎన్ని రకాల చర్యలు, ప్రయత్నాలు చేస్తున్నా స్మగ్లర్లు మాత్రం వారి పంథాను వీడడంలేదు. వారిలో ఎలాంటి మార్పులు రావడంలేదు. స్మగ్లర్లు కలపను అక్రమంగా తరలిస్తున్నారు. స్థానిక స్మగ్లర్లతో పొత్తులు పెట్టుకుని విలువైన కలప దుంగలను అక్రమంగా తరలించుకుపోతున్నారు. అడపాదడపా స్మగ్లర్లు అక్రమంగా వివిధ వాహనాల్లో తరలిస్తున్న విలువైన కలప దుంగలను పట్టుకుంటున్నారు. అడవులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అధికారులు అన్నారు. మరోవైపు అడవులను సంరక్షించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఖమ్మం,వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ ప్రాంతాల్లో అడవుల రక్షణకు చర్యలు తీసుకుంటున్నారు. స్మగ్లర్ల అణచివేతకు గట్టి చర్యలు తీసుకుంటే తప్ప అడవులను కాపాడుకునే పరిస్థితి లేదు. ప్రతి రోజూ ఏదో ఒక ప్రాంతంలో టేకు చెట్లు నేలకొరుగుతుండడంతో దట్టమైన అడవులు మైదానాలుగా మారుతున్నాయి. దీనికితోడు పోడు వ్యవసాయం కూడా అడవులను దెబ్బతీస్తోంది. ఇటీవలి ఘటనలనేపథ్యంలో అధికారులు కూడా కఠినంగానే వ్యవహరి స్తున్నారు. పొరుగు జిల్లాలైన వరంగగల్, కరీంనగర్, నిజామాబాద్, హైదరాబాద్, పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్రలో ఇక్కడి టేకు కలపకు మంచి డిమాండ్ ఉండడంతో హైటెక్ తరహాలో అక్రమంగా రవాణా జరుగుతోంది. రాత్రి వేళల్లో అడువుల్లోకి వెళ్తూ విలువైన టేకు చెట్లను నరికి వేస్తున్నారు. మరి కొందరు స్మగ్లర్లు స్థానికంగా ఉన్న గిరిజనులను మచ్చిక చేసుకుని వారికి దినసరి కూలీ చెల్లిస్తూ చెట్లను నరికి వేయి స్తున్నారు. తనిఖీలు చేయడానికి వెళ్లిన తరుణంలో అధికారులపై స్మగ్లర్లు రాళ్లు, కర్రలతో ఎదురు దాడులకు పాల్పడుతున్నారు. నాణ్యమైన టేకు కలప ఉన్నదని స్వయంగా కలప స్మగ్లర్లే నిర్భయంగా పేర్కొంటు న్నారు. పోలీసులు చర్యలు తీసుకునే లోపే స్థానిక రాజకీయ నేతల ఒత్తిళ్లు పెరిగిపోతుండడంతో, స్మగ్లర్లపై ఫిర్యాదులు చేసినా ఎలాంటి ప్రయోజనం కనిపించడంలేదని అటవీశాఖాధికారులు వాపోతున్నారు. అడవులతో కలిగే ఉపయోగాలు, అవి లేకుంటే కలిగే అనర్థాలపై అటవీశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించారు.

## దేశచరిత్రలో రైతుబంధు ఓ సువర్ణాధ్యాయం

### రైతులను ఆదుకోవడమే లక్ష్యంగా కెసిఆర్ ప్రణాళిక

### అన్నదాతలకు అండగా తెలంగాణ వ్యవసాయ విధానం

### దేశంలో లేని విధంగా అభివృద్ధి పథకాలు: మంత్రి

**మహబూబ్‌నగర్,జనవరి10:** దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించే విధంగా క్రమం తప్పకుండా రైతుబంధు కింద నిధులు జమచేస్తున్నామని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. కేసీఆర్ మానస పుత్రిక రైతుబంధు అని మంత్రి అన్నారు. ఇదో మహత్తర కార్యక్రమమని... కానీ కొందరు దీని పరమార్థం తెలియకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఉమ్మడి ఏపీ రైతు ఆత్మహత్యల్లో ఫస్ట్, దిగుబడిలో లాస్ట్ ఉండేదన్నారు. ఉమ్మడి పాలకులు అంతా అన్నం పెట్టిన రైతులకు సున్నం పెట్టినవారే అని మంత్రి విమర్శించారు. కానీ నేడు తెలంగాణలో ఎక్కడ చూసినా పచ్చని పొలాలు, ధాన్యం రాసులు.. రైతుబాగు పడుతున్న దృశ్యాలు కనిపిస్తాయని అన్నారు. రైతుబంధును విమర్శిస్తున్న ప్రతీ కాంగ్రెస్, బీజేపీ కార్యకర్త రైతుబంధు తీసుకున్న వారే అని తెలిపారు. రైతుబంధు తీసుకంటున్న ప్రతిపక్ష నేతలు దీనిని కాదని అనగలరా అని ఆయన అన్నారు. రైతుబంధు స్ఫూర్తితోనే కిసాన్ సమ్మాన్ పథకాలు తెచ్చారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మహా సంకల్పానికి శిరస్సు వహించి నమస్కరిస్తున్నామని మంత్రి అన్నారు. రైతుబంధు ద్వారా 50 వేల కోట్లు రైతుల ఖాతాలో జమచేయడం మామూలు విషయం కాదని, అదో సాహసం కార్యక్రమమని అన్నారు. అప్పటికీ ఇప్పటికీ పరిస్థితి ఎంత మారిందో తెలంగాణ ప్రజలు గుండె



మీద చేయి పెట్టుకుని ఆలోచించాలన్నారు. తెలంగాణ వ్యవసాయ రంగంలో సాధించిన విజయాలు ట్రైనీ ఐఎఎస్‌లకు పాఠ్యంశాలుగా మారాయి. కోటి ఎకరాల మాగాణెళి కాదు..ముక్కోటి టన్నుల ధాన్యగారంగా తెలంగాణ మారింది. వ్యవసాయానికి కేసీఆర్ ఇచ్చిన ఊతమే రైతు జీవితాలను మార్చింది. వేరే రాష్ట్రాలు కూడా రైతు బంధును అనుసరిస్తున్నాయి. రైతు బీమా రైతుకు రక్షణ కవచంగా మారింది. రైతు బీమాతో కేసీఆర్ రైతులకు అన్నగా మారారు. ఇలాంటి పథకం ప్రపంచంలో ఎక్కడైనా ఉందా అని అన్నారు. కేంద్రం నుంచి నయాపైసా సాయం లేకున్నా కాలంతో పోటీపడి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టాం. కాళేశ్వరం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులు కేసీఆర్‌కు రెండు కండ్లు. పాలమూరు ప్రాజెక్టు దక్షిణ తెలంగాణకు వరప్రదాయిని అయితే.. కాళేశ్వరం ఉత్తర తెలంగాణకు ఊపిరి. పాలమూరు బీడు భూములకు ఖిల్లాగా ఉండేది. ఇపుడు చేపల చెరువులకు అడ్డాగా మారింది. కేసీఆర్ వ్యవసాయానికి దిక్సూచిగా మారారని పేర్కొన్నారు. భూగర్భ జలాల సంరక్షణలో తెలంగాణ ఆదర్శప్రాయంగా ఉందని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. పాలమూరు నుంచి వలస పోయిన కార్మికులు వెనక్కి వస్తున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భూమి అమ్ముతామంటే కొనేవారు దిక్కులేరని.. ఇప్పుడు భూమి కొందామంటే.. అమ్మేవారు లేరని ఆయన పేర్కొన్నారు. రైతుల ఆత్మహత్యలను తగ్గించడంలో తెలంగాణ ముందు ఉందని పార్లమెంట్‌లో చెప్పారని ఆయన వెల్లడించారు. నాడు దాశరథి నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్నారు..నేడు తెలంగాణ ముక్కోటి టన్నుల ధాన్యగారంగా మారిందని ఆయన తెలిపారు. తెలంగాణ దేశానికి అన్నపూర్ణగా మారిందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.




ఐనవోలు జాతరకు ఏర్పాట్లు

వరంగల్,జనవరి10(ప్రజామంటలు):ఐనవోలు జాతరకు భారీగా ఏర్పాట్లు చేశారు. ఐనవోలు మల్లికార్జున స్వామి, కొత్తకొండ వీరభద్రస్వామి జాతరలు జరుగనున్నాయి. ఈ జాతరలకు ప్రత్యేక బస్సులను నడిపేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. హన్మకొండ బస్టాండ్‌లో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇక్కడి నుంచి కొత్తకొండకు అదనపు సర్వీసులు నడపనున్నారు. ఇవి దేవాలయం సమీపానికి ప్రయాణికు లను చేరవేస్తాయని అధికారులు పేర్కొన్నారు. ఐనవోలు మల్లన్న జాతరకు ప్రత్యేక బస్సులు నడిపేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇవి వరంగల్ బస్‌స్టేషన్ నుంచి భక్తులను చేరవేస్తాయన్నారు. ఐనవోలు జాతరలో మొక్కులు సమర్పించుకున్న భక్తులు కొమురవెల్లికి వెళ్లడానికి బస్సులు అందుబాటులో ఉంచుతామన్నారు.

ఆజ్మీర్ దర్గాను దర్శించుకున్న పోచారం

నిజామాబాద్,జనవరి10(ప్రజామంటలు): తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం రాజస్థాన్‌లోని అజ్మీర్ షరీఫ్ దర్గాను దర్శించుకున్నారు. దర్గాపై చాదర్, పుష్పలను సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఆయనకు దర్గా పెద్దలు స్వాగతం పలికారు. ఆయన వెంట శాసన మండలి చైర్మన్ గుత్త సుఖేందర్‌రెడ్డి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన



ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి రాజస్థాన్‌లో ఆల్ ఇండియా ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనేందుకు వెళ్లిన సందర్భంగా ఆయన దర్గాను సందర్శించారు.

కంటివెలుగుతో వెలుగు ప్రసాదిద్దాం

కార్యక్రమ సమీక్షలో మంత్రి నిరంజన్ రెడ్డి

గద్వాల,జనవరి10(ప్రజామంటలు): వంద రోజుల కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు విజయవంతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి కోరారు. కంటిచూపుతో ప్రజలు ఇబ్బందులు పడకుండా కంటి వెలుగు అనే బృహత్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టారని పేర్కొన్నారు మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన కంటి వెలుగు సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇటీవల



రాష్ట్రంలోని గర్భిణులకు రక్తహీనత నుంచి కాపాడేందుకు ప్రభుత్వం కిట్స్‌ను అందజేసిందని తెలిపారు. జిల్లాలోని 255 గ్రామ పంచాయతీలు, 87 మున్సిపల్ వార్డుల్లో ప్రజలకు వైద్యాధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. కంటి వెలుగు ప్రారంభం నుంచి చివరి వరకు వందరోజుల పాటు ఉత్తేజంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు. ఆహార పోషక లోపాల వల్ల అంధత్వం వస్తుందన్నారు. సమావేశంలో ఎంపీ రాములు, కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి, వైద్యాధికారులు పాల్గొన్నారు.

సైబర్ టవర్స్‌లో అత్యాధునిక సైన్స్ పార్క్

ఉద్యోగులు హాయిగా పనిచేసుకునేలా నిర్మాణం

హైదరాబాద్,జనవరి10(ప్రజామంటలు): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సైబర్ టవర్స్ దగ్గర అధునాతన హంగులతో కూడిన సైన్స్‌పార్క్ నిర్మించబోతోంది. ఈ పార్క్‌లో కూర్చొని ఉద్యోగులు పనిచేసుకోవచ్చు. అందుకు వీలుండేలా సీట్లు, ఛార్జింగ్ పాయింట్లు, వైఫై కనెక్టివిటీని కూడా ఏర్పాటు చేయనున్నారు. ఇంటరాక్టివ్ సైన్స్ పార్క్‌గా పిలిచే ఈ పార్క్ లో సైన్స్ పరికరాలు, సైన్స్ కాన్సెప్ట్ లు నేర్చుకోవడానికి అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులోకి తేనున్నారు. వీటితో పాటు పార్కులో ఓపెన్ జిమ్ కూడా ఉండబోతుంది. అన్ని వయసుల వారిని ఈ పార్క్ లోకి అనుమతిస్తారు. సీనియర్ సిటిజన్స్, వికలాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. పార్క్ చుట్టూ ఐటీ కంపెనీలు, హాస్టళ్లు, గెస్ట్ హౌజ్ లు, హాస్పిటల్స్, రెసిడెన్షియల్ అపార్ట్ మెంట్లు ఉండటంతో జీహెచ్ఎంసీ అధికారులు పార్క్ నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. వాష్ రూమ్స్, సెక్యూరిటీ ఫీచర్లు కూడా ఈ పార్క్‌లో ఉన్నాయి.

ఆదిలాబాద్‌కు ప్రత్యేక బస్సులు

ఆదిలాబాద్,జనవరి10(ప్రజామంటలు): సంక్రాంతి సెలవులను దృష్టిలో ఉంచుకొని జిల్లాకు సెలవుల కోసం వచ్చే వారికోసం ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. వారి సౌకర్యార్థం హైదరాబాద్‌లోని జేబీఎస్ నుంచి ఆదిలాబాద్‌కు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు డీఎం తెలిపారు. ఈనెల 12 నుంచి సెలవులు ప్రారంభమవు తున్న నేపథ్యంలో విద్యార్థులు తమతమ సొంత గ్రామాలకు వెళ్లేందుకు ఇబ్బందుల్లేకుండా వీటిని ఏర్పాటు చేశామని చెప్పారు. రోజూవారి బస్సులతో పాటు జేబీఎస్ నుంచి ఆదిలాబాద్‌కు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి గంట వ్యవధి చొప్పున ప్రత్యేకంగా ఎక్స్‌ప్రెస్ బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. వీటికి సైతం రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించామన్నారు. ప్రయాణికులు ఇంటర్‌నెట్ ద్వారా సీటు రిజర్వేషన్ చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఆర్టీసీని ఆదరించి ఈసదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సిఎస్ సోమేశ్ కుమార్ రాజీనామా చేయాలి

హైకోర్టు తీర్పుతో కాంగ్రెస్, బిజెపిల డిమాండ్

తక్షణమే ఎపికి పంపాలని నేతల సూచన

టాప్ కేడర్‌లో అంతా బీహారీలేని ఆరోపణలు

హైదరాబాద్,జనవరి10(ప్రజామంటలు): సీఎస్ సోమేశ్ కుమార్‌పై హైకోర్టు తీర్పుతో ఆయన వెంనే రాజీనామా చేయాలన్న డిమాండ్ వచ్చింది. సిఎస్ సోమేశ్‌తో రాజీనామా చేయించి, తక్షణమే ఎపికి పంపాలని వివిధ పార్టీల నేతలు డిమాండ్ చేశారు. కోర్టు తీర్పును గౌరవించాలన్నారు. ఎపి కేడర్ అధికారికి సిఎస్ పదవి ఎలా కట్టబెడతారని ప్రశ్నించారు. కేవలం కెసిఆర్ తనకు అనుకూలంగా ఉన్ వారికే ఉన్నతపదవులు కట్టబెట్టారని బిజెపి, కాంగ్రెస్ నేతలు విమర్శించారు. ఇదిలావుంటే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ సీఎం కేసీఆర్‌తో భేటీ అయ్యారు. సోమేష్ కుమార్‌ను ఏపీ కేడర్ కు వెళ్లాలంటూ కోర్టు ఉత్తర్వులుజారీ చేసిన నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. హైకోర్టు తీర్పును సోమేష్ కుమార్ సుప్రీంకోర్టులో సవాల్ చేస్తారా..లేదా.. అనే అంశంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. తాము మొదటి నుండి ఫిర్యాదు చేస్తున్నామని, ఇక్కడ ఉన్న వాళ్ళను కాదని ఏపీక్యాడర్ అధికారిని సీఎస్ చేయడం ఏంటని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. కొందరు అధికారులు కేసీఆర్ అడుగులకు మడుగులు ఒత్తుతున్నారని చెప్పారు. కేసీఆర్‌కు అనుకూలంగా పనిచేసిన వారికే పోస్టింగ్‌లని, టాప్ 15 ఐఏఎస్, ఐపీఎస్ అధికారులంతా బీహారీ వాళ్లేనన్నారు. ఇప్పటికైనా ఇక్కడి వారికీ అవకాశం ఇవ్వాలని ఆయన సూచించారు. బుధ,గురువారాల్లో ఇంచార్జి మానిక్ రావు థాక్రే హైదరాబాద్‌లో ఉంటారని తెలిపారు. వరుసగా రెండు రోజులపాటు నేతలతో సమావేశాలు ఉంటాయన్నారు. పీఏసీ, ఎగ్జిక్యూటివ్ కమిటీ, డీసీసీ నేతలతో, వివిధ కమిటీలతో మాట్లాడు తారని పేర్కొన్నారు. అనుబంధ సంఘాల నేతలతో కూడా మీటింగ్ ఉంటుందన్నారు. తెలంగాణ సీఎస్ సోమేశ్ కుమార్ తక్షణమే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవికి సోమేశ్ కుమార్ రాజీనామా చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ డిమాండ్ చేశారు. సోమేశ్ ఏపీ కేడర్‌కు వెళ్లాలంటూ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ స్పందించారు. కోర్టు ఇచ్చిన తీర్పును ప్రభుత్వం పాటించాలని చెప్పారు. సోమేశ్‌ను సీఎస్ బాధ్యతల నుంచి



తప్పిస్తూ ఏపీకి బదిలీ చేయాలని ఆయన కోరారు. 2014 రాష్ట్ర విభజన తరువాత డీఓపీటీ ఇచ్చిన ఆదేశాలను తుంగలో తొక్కి.. ఏపీకి చెందిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు తెలంగాణలో కీలక బాధ్యతలు ఇవ్వడం అనైతికం, అప్రజాస్వామికమని బండి ఆరోపించారు. సీఎం కేసీఆర్ తన రాజకీయ అవసరాల కోసం అధికారులను పావుగా వాడుకున్నారని బండి సంజయ్ విమర్శించారు. చట్టాలను, రాజ్యాంగాన్ని, కేంద్ర నిబంధనలను ఆయన గౌరవించలేదని ఆరోపించారు. తెలంగాణకు కేటాయించబడ్డ ఎందరో అధికారులు సీనియారిటీ లిస్టులో ఉండగా.. ఏపీకి కేటాయించబడ్డ సోమేశ్ కుమార్‌ను చీఫ్ సెక్రటరీగా నియమించి కేసీఆర్ రాజకీయ లబ్ది పొందారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 317 జీవో సహా అనేక ఉద్యోగ, ప్రజా వ్యతిరేక ఉత్తర్వులను సోమేశ్ ద్వారా విడుదల చేయించారని చెప్పారు. హెచ్ఎండీఏ, రెవిన్యూ, ఇరిగేషన్, హోం తదితర శాఖల్లో తమకు అనుకూలమైన అధికారులను నియమించుకుని.. పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడేందుకు సోమేశ్ ను పావుగా వాడుకున్నారని బండి సంజయ్ విమర్శించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఒక న్యాయం సోమేశ్ కుమార్ కు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా హైకోర్టు ఆదేశాల ప్రకారం సోమేశ్ కుమార్ తొలగించి తెలంగాణ వ్యక్తిని లేదా తెలంగాణకు కేటాయించిన వ్యక్తిని సీఎస్‌గా నియమించాలన్నారు. డీవోపీటీ ఆదేశాల మేరకు ఏపీకి కేటాయించబడ్డ అధికారులను ఆ రాష్ట్రానికి బదలాయించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. సోమేశ్‌కుమార్‌కు సీఎస్ బాధ్యతలు చట్టవిరుద్ధమని బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. విభజన తర్వాత ఏపీకి కేటాయించిన సోమేశ్‌కుమార్ ను ఇక్కడే ఉంచడమే కాకుండా అత్యున్నత బాధ్యతలు అప్పగిస్తారా అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ భారత రాజ్యాంగాన్ని కాకుండా.. కల్వకుంట్ల రాజ్యాంగం అమలు చేస్తున్నారని మండిపడ్డారు. సోమేశ్ కుమార్‌ను వెంటనే ఏపీకి పంపాలని సూచించారు. తెలంగాణ సీఎస్‌గా సోమేశ్ కుమార్ కొనసాగింపును రద్దు చేస్తూ హైకోర్టు వెలువరించిన తీర్పుపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కేఏ పాల్ స్పందించారు. రాష్ట్రానికి సీఎస్ శని తొలగిపోయిందని వ్యాఖ్యానించారు. కామారెడ్డిలో మాస్టర్ ప్లాన్ పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కామారెడ్డి రైతుల తరపున తాను పోరాడుతానని చెప్పారు. రాష్ట్రంలోని రైతులందరికీ న్యాయం జరగాలన్నారు. కామారెడ్డి రైతుల కేసు విషయంలో పార్టీ ఇన్ పర్సన్ గా పిటిషన్ వేశామని కేఏ పాల్ చెప్పారు. తెలంగాణ హైకోర్టులో వాదనలు వినిపిస్తానని తెలిపారు. కామారెడ్డి రైతులకు న్యాయం జరిగేంత వరకూ పోరాడుతానని చెప్పారు. రైతులెవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని కోరారు. 'తప్పకుండా న్యాయం గెలుస్తుంది. రైతులు ఆందోళన చెందవద్దని పిలుపునిచ్చారు.

చలిగాలులతో రాష్ట్రం గజగజ

క్రమంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు

హైదరాబాద్,జనవరి10(ప్రజామంటలు): ఉత్తర, ఈశాన్య గాలులు వీస్తుండటంతో రాష్ట్రం గజగజ వణికి పోతున్నది. సాధారణంగా సంక్రాంతి ముందు చలి తీవ్రంగా ఉంటుంది. అయితే ఈ యేడు మరీ విపరీతంగా పెరిగింది. మూడురోజులుగా ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. దీంతో వాతావరణం చల్లబడి చలి తీవ్రత పెరిగింది. 2019 తరువాత రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కంటే 5 డిగ్రీలకు పడిపోవడం గడిచిన మూడేళ్లలో ఇదే రికార్డు అని వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. మరో 3రోజుల వరకు శీతలగాలులు మరింత పెరగవచ్చని తెలిపారు.గత మూడేండ్లలో ఎన్నడూ లేనంతగా హైదరాబాద్‌లో 5 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో గ్రేటర్ హైదరాబాద్‌కు అధికారులు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో అత్యల్ప ఉష్ణోగ్రత 4.6 డిగ్రీలు, జీహెచ్ఎంసీలో రంగారెడ్డి జిల్లా శివరాంప్లలెలో 7.8 డిగ్రీలుగా నమోదైంది. వచ్చే 3 రోజులు 4 నుంచి 10 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నదని అధికారులు చెప్పారు. మొత్తంగా రాష్ట్రంలో చలి తీవ్రత నానాటికీ పెరుగుతోంది. ఆదివారం సిర్పూర్‌లో అత్యల్పంగా 4.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా.. సోమవారం సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలో అంతకన్నా తక్కువగా 4.6 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది! రాష్ట్రవ్యాప్తంగానూ అతి తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సిర్పూర్‌లో సోమవారం 4.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, వికారాబాద్ జిల్లా మర్పల్లి, రంగారెడ్డి జిల్లా తట్టేపల్లిలో 5, మంగపల్లిలో 5.2, తలకొండపల్లి చుక్కాపూర్‌లో 5.8, మన్నెగూడలో 6.4, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద 6.5, యాచారం, కందుకూరులో 6.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హైదరాబాద్ శివారు ప్రాంతాల ప్రజలూ చలితీవ్రతకు



వణికిపోతు న్నారు. రాజేంద్రనగర్‌లో అత్యల్పంగా 7.8 డిగ్రీల ఉష్ణోగ్రత, సికింద్రాబాద్‌లో 8.9, అల్వాల్‌లో 9.2, పటాన్‌చెరులో 9.6, ఎల్బీనగర్‌లో 9.7, హయత్‌నగర్‌లో 10.3, గాజులరామారంలో 10.4, కూకట్‌పల్లి, జూబ్లీహిల్స్‌లో 10.5, మూసాపేట్‌లో 11, కార్వాన్‌లో 11.1 డిగ్రీలు నమోదయ్యాయి. సాయంత్రం 6గంటల నుంచి పొద్దున 9-10 గంటల దాకా ఎముకలు కొరికే చలితో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. నగరంలో ఎల్లో, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసినట్లు ఐఎండీ డైరెక్టర్ నాగరత్న తెలిపారు. ఈ నెల 20 వరకూ నగర వాతావరణంలో మార్పులు ఉంటాయని ఆమె చెప్పారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రైతుబంధుతో ఏటా పెట్టుబడి సాయం: ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి

రంగారెడ్డి, జనవరి10(ప్రజామంటలు): రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుం దని, రైతుల



కళ్లలో ఆనందం చూసేందుకు ప్రత్యేక ప్రణాళికతో కేసీఆర్ ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి అన్నారు. రైతు సంక్షేమం కోసం 24గంటల నిరంతర నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామన్నారు. రైతుబంధు కింద 50వేల కోట్లు అందించడం గర్వకారణమన్నారు. రైతులంతా సంక్రాంతి పండగచేసుకునే సుదినమని అన్నారు. జిల్లాలో 49 గోదాములు నిర్మించా మని, మరికొన్ని నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. రైతులను అన్ని విధాల ఆదుకొనేందుకు కేసీఆర్ అన్ని విధాల కృషి చేస్తున్నారని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా రైతు సమితుల ఏర్పాటుతో పాటు, రైతులకు సాగులో సూచనలు ఇచ్చేందుకు 5వేల ఎకరాలకు ఏఓను నియమిస్తున్నారని తెలిపారు. దీనితో ఖరీఫ్, రబీ ప్రారంభంలో పెట్టుబడుల కోసం రైతులు ఇబ్బందులు పడకుండా రెండు కాలాల్లో కలిపి ఎకరానికి 10వేలు నేరుగా బ్యాంకుల్లో వేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. రైతుల సంక్షేమంతో పాటు అన్ని వర్గాల ప్రజల అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఇప్పటికే బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక పథకాలతో వారి ఆర్థికాభివృద్ధికి కేసీఆర్ తోడ్పాటును అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్ష పార్టీలు జీర్ణించుకోలేక పోతున్నాయని, అభివృద్ధిని అడ్డుకొనేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నాయ న్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా, ఎన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్రంను అన్ని రంగాల్లో అభివృద్ధిపర్చి దేశానికే ఆదర్శంగా నిలిపేందుకు కేసీఆర్ పట్టుదలతో ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు.

మహిళల సంక్షేమానికి పెద్దపీట

షాదీముబారక్, కళ్యాణలక్ష్మి పేదలకు వరం :ఎమ్మెల్యే

ఆదిలాబాద్,జనవరి10(ప్రజామంటలు): బంగారు తెలంగాణ రాష్ట్ర నిర్మాణమే తెరాస ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. ప్రభుత్వం ఆసరా పింఛను, ఆహార భద్రత, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, ఇలా అనేక పథకాలను ప్రభుత్వం ప్రవేశ పెట్టి నిరుపేదలకు సహాయం అందిస్తుం దన్నారు. అందుకే కేసీఆర్ నాయకత్వంలో తామంతా సైనికుల్లా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. అందుకోసం రాష్ట్రంలోని మంత్రులు, ఎమ్మెల్సీలు, శాసనసభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పనిచేస్తున్నారని అన్నారు. ఎందరికో సిఎం కెసిఆర్ భరోసా కల్పించారని మహిళలు జీవితాంతం సిఎం కెసిఆర్‌కు రుణపడి ఉంటారని



అన్నారు. మహిళలను దృష్టిలో పెట్టుకొని టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. గర్భిణులకు ఆరోగ్యలక్ష్మితో పాటు అమ్మ ఒడి పథకం ద్వారా ప్రభుత్వ దవాఖానలో ప్రసవాలు జరుపుకొన్న మహిళలకు పాప పుడితే రూ. 13 వేలు, బాబు పుడితే రూ. 12 వేలతో పాటు రూ. 2వేల విలువ చేసే కేసీఆర్ కిట్‌ను అందజేస్తున్నామని తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా పెళ్లి చేసుకొన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన వారందరికీ రూ.లక్షా,116 అందిస్తూ కేసీఆర్ పెద్దన్న పాత్రను పోషిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని కుల వృత్తులకు ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటున్నారని చెప్పారు.

ఓర్వలేకనే బీజేపీ నేతల విమర్శల దాడి

ఇచ్చిన హామీలను నిలబెట్టుకోండి

మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

వరంగల్,జనవరి10(ప్రజామంటలు): సీఎం కేసీఆర్ తెలంగాణ బాహుబలి అని, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేకనే బీజేపీ విమర్శల దాడి చేస్తోందని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆరోపించారు. బిజెపి ఇచ్చిన హామీల్లో గిరిజన యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏమైందని ప్రశ్నిం చారు. బీజేపీ తెలంగాణకు చేసిన అభివృద్ధి ఏంటని అన్నారు. కేసీఆర్‌ను విమర్శించే అర్హత బండి సంజయ్‌కు లేదన్నారు. అభివృద్ధి సూచీలో మీరెక్కడున్నారో తెలుసా..? అంటూ కడియం శ్రీహరి ప్రశ్నల వర్షం కురిపించారు. మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని భ్రష్టు పట్టిస్తోంది, ఇది ప్రమాదకకరమని అన్నారు. మతోన్మాదులకు తెలంగాణలో చోటు లేద న్నారు. బీజేపీ నాయకులు సీఎం కేసీఆర్‌పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడ టాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గతంలో తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని మెచ్చుకున్న వారే ఇప్పుడు దూషిస్తున్నారని, బీజేపీ నాయకులు పగటి వేషగాళ్లలా వ్యవహరిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. బీజేపీ బలహీన పడటంతోనే ఇలాంటి చర్యలకు దిగుతున్నారని, బీజేపీది రాజకీయ దివాళకోరుతన అని కడియం శ్రీహరి పేర్కొన్నారు. కేంద్రానికి అన్ని సంస్థలను అమ్మడమే తెలుసు అని మండిపడ్డారు. బీజేపీ వ్యతిరేక శక్తులను కేసీఆర్ ఏకం చేస్తారని, దానికి తెలంగాణ కేంద్రంగా ఉంటదని తెలిపారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎన్ని అడ్డంకులు ఎదురయినా ఆగని రైతుబంధు

మహబూబ్‌నగర్,జనవరి10(ప్రజామంటలు): రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షే మమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నదని, రైతుల కళ్లలో ఆనందం చూసేందుకు ప్రత్యేక ప్రణాళికతో కేసీఆర్ ముందుకు సాగుతున్నారని వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా రైతుబంధు ఆగడం లేదని అన్నారు. రైతుబంధుతో రైతులు పెట్టుబడి సాయం పొందుతున్నారని అన్నారు. దాదాపు 50వేల కోట్ల వరకు నగదు జమ చేశామని అన్నారు. రైతుబంధు, రైతుబీమ, ఉచిత విద్యుత్ పథకాలతో దేశంలోనే తెలంగాణ వ్యవసాయం అగ్రస్థానంలో నిలిచిందన్నారు. రైతు సంక్షేమం కోసం 24గంటల నిరంతర నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామన్నారు. రైతుల సంక్షేమంతో పాటు అన్ని వర్గాల ప్రజల అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఇప్పటికే బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక పథకాలతో వారి ఆర్థికాభివృద్ధికి కేసీఆర్ తోడ్పాటును అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్ష పార్టీలు జీర్ణించుకోలేక పోతున్నాయని, అభివృద్ధిని అడ్డుకొనేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నాయన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా, ఎన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్రంను అన్ని రంగాల్లో అభివృద్ధిపర్చి దేశానికే ఆదర్శంగా నిలిపేందుకు కేసీఆర్ పట్టుదలతో ముందుకు సాగుతున్నారని మంత్రి పేర్కొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన
# ఇళ్ళ పట్టాలను పంపిణీ చేసిన మంత్రి కొప్పుల

**జగిత్యాల జనవరి 10 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ టి.ఆర్. నగర్ చెందిన నిరుపేదలు జివో నం. 58 ద్వారా ఇటీవల దరఖాస్తు చేసుకోగా అర్హులైన 58




మంది పేదలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇళ్ళ పట్టాలను జిల్లా కేంద్రం లో సమీకృత కలెక్టర్ కార్యాలయం లో లబ్దిదారులకు పంపిణి చేసిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ,స్థానిక ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, కలెక్టర్ జి. రవి నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్, డిసిఎంఎస్ ఛైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి, లైబ్రరీ ఛైర్మెన్ డా. చంద్రశేఖర్ గౌడ్, అదనపు కలెక్టర్ లు బి.ఎస్. లత, మకరంద్, అధికారులు తదితరులు.

## జిల్లా స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు
# ప్రారంభించిన సీ.ఐ. కిరణ్

**హుస్నాబాద్ జనవరి 10 (ప్రజామంటలు):** జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు సిఐ ఎర్రల కిరణ్ తెలిపారు జనవరి 12 న స్వామి వివేకానంద జయంతి (జాతీయ యువజన దినోత్సవం) సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత మేడం ఆదేశానుసారం హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ క్రీడా ప్రాంగణంలో మంగళవారం సీఐ కిరణ్, ఎస్సై శ్రీధర్, నరేందర్ కలిసి కబడ్డి ఆటలను ప్రారంబించారు. ఇవాళ, రేపు కబడ్డీ క్రీడలు జరగుతాయని అని వారు తెలిపారు. వారితో కబడ్డి ఆట ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు వారు మాట్లాడుతూ....యువతను ప్రోత్సహించాలని ఉద్దేశంతో హుస్నాబాద్ సిద్దిపేట గజ్వేల్ డివిజన్ చెందిన క్రీడాకారులుతో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 18 బాలుర జట్లు 8 బాలిక జట్లు పాల్గొన్నాయి అని భోజన వసతి కల్పిస్తున్నామని వినియోగించుకోవాలని కోరారు. పోటీలో గెలుపొందిన విజేతలకు సిపి శ్వేతా రెడ్డి 12 వ తేదీన బహుమతులు అందజేస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పిఇటీ జంగాపల్లి వెంకట నరసయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీ కొట్టడం వల్ల
# ఇంటి గోడలు ధ్వంసం

**ఎల్కతుర్తి జనవరి 10 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం, మద్యం సేవించడం అతివేగంగా నడపడం వల్ల ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు



తెలిపారు. వివరాల్లోకి వెళితే స్థానికులు తెలిపిన కథనం ప్రకారం హుజురాబాద్ నుండి ఎల్కతుర్తికి వస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ అతి స్పీడ్ గా వచ్చి టర్నింగ్ మీద వేగంగా ఢీకొట్టడం వల్ల 108 ఉద్యోగులు ఉంటున్న ఇంటి గోడలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి అప్పటికే రూమ్ లో నిద్రిస్తున్న ఉద్యోగస్తులు, చుట్టూ ఉన్న షాపు వాటర్ ప్లాంట్ వారు భయభ్రాంతులకు గురై ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. ఈ సందర్భంగా పైలట్ రాజు మాట్లాడుతూ టాక్టర్ డ్రైవర్ మద్యం సేవించి అతి వేగంగా వచ్చి అజాగ్రత్తగా నడపడం వల్ల పెను ప్రమాదం సంబవించిందని కొంచెం అయితే మా ప్రాణాలు గాల్లో కలిసిపోయేవని వాపోయాడు. ఏదైనా జరగరానిది జరిగితే మా కుటుంబాల పరిస్థితి ఏంటి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా డ్రైవర్లు జాగ్రత్తగా నడపాలని ధ్వంసమైన గోడలకు మరమ్మతులు తక్షణమే చేపించాలని కోరాడు. లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పోలింగ్ బూత్
# బాధ్యులచే సమీక్ష సమావేశం

**గుంతకల్ జనవరి 10 (ప్రజామంటలు):** శక్తి కేంద్ర ఇన్చార్జిగా బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వనగొంది విజయలక్ష్మి గృహంలో పోలింగ్ బూత్ సమావేశాన్ని నిర్వహించి పోలింగ్ బూత్ లో ఉన్నటువంటి సమస్యల గురించి అలాగే బిజెపి యొక్క సిద్ధాంతాన్ని మరియు కేంద్ర ప్రభుత్వం యొక్క పథకాలను




ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి అనే కార్యచరణ గురించి పోలింగ్ సమావేశాల్లో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా గుంతకల్ అసెంబ్లీ ఫుల్ టైమర్ నర్సప్ప, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వనగొంది విజయలక్ష్మి, బిల్డింగ్ సెల్ జిల్లా కన్వీనర్ గుర్రం సూర్యనారాయణ, అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ తిమ్మారెడ్డి , మాజీ మండల అధ్యక్షులు విశ్వనాథ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మావతి, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి బసమ్మ పాల్గొనడం జరిగింది.

## ఈ నెల 8 నుండి 2వ విడుత
# కంటి వెలుగు కార్యక్రమం

**అధికారులు సమన్వయంతో పనిచేసి**

**కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**జనగామ జనవరి 10 (ప్రజామంటలు):** ఈనెల 18 నుండి ప్రారంభం కానున్న 2వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లతో పాటు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శివ లింగయ్య అధికారుల ఆదేశించారు. మంగళవారం జనగామ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డి ఎం హెచ్ ఓ మహేందర్, ఆర్డీవో మధుహమోన్ కలసి కంటి వెలుగు రెండో విడత కార్యక్రమం ఏర్పాట్ల పై మండల స్పెషల్ ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్, ఎంపీడీవో లు ,ఎంఆర్ఓ లు మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ%శీ% ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండో విడత వెలుగు కార్యక్రమాన్ని జిల్లాలో అధికారులందరూ సమన్వయంతో బాధ్య తాయుతంగా విధులు నిర్వహించాలని అన్నారు, మండల స్థాయిలో మెడికల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, ఎంఆర్ఓ ఒక బృందంగా వుండి కంటి వెలుగు శిబిరాల ఏర్పాటు స్థలాల ఎంపికలో క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిర్ధారించుకోవాలని ఆదేశించారు. కంటి వెలుగు క్యాంపులు నిర్వహించే చోట్ల కుర్చీలు, టెంట్లు, మూత్రశాలలతో, త్రాగునీరు అందుబాటులో ఉంచాలని అదేవిధంగా నిరంతరాయంగా కరెంటు సరఫరా జరిగే విధంగా ముందు జాగ్రతలు చేసుకోవాలని ఆదేశించారు, కంటి వెలుగు క్యాంపులు నిర్వహించు ప్రదేశాలలో ఎలాంటి చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు, వైద్య సిబ్బంది సాధ్యమైనంతవరకు రాత్రిపూట స్థానికంగా బస చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. దీంతో పాటు కంటి వెలుగు కార్యక్రమం ఏఏ రోజు ఎక్కడ నిర్వహిస్తున్నారనే వివరాలను ముందుగానే ఆయ ప్రాంతాల ప్రజలకు తెలియజేసేలా ప్రచారం నిర్వహించాలని అలాగే ప్రతి మండలంలో రోజుకు రెండు ప్రదేశాలలో క్యాంపులు నిర్వహించాలని, క్యాంపు ఏర్పాట్లన్నీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసేందుకు పక్క ప్రణాళికలు రుపొంధించు కొవాలని బతెలిపారు. కంటి వెలుగు వెలుగు కార్యక్రమాన్ని ఎటువంటి సమస్యలు తలెత్తకుండా మండల స్థాయిలో సర్పంచులు స్థానిక ప్రజా ప్రతినిధులను సహాయ సహకారాలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అలాగే కంటి వెలుగు కార్యక్రమంపై గ్రామాల్లో విస్తృత స్థాయి ప్రచారం నిర్వహించడంతో పాటు కంటి వెలుగు నిర్వహించే ప్రాంతాలను ముందుగానే గుర్తించాలన్నారు. అలాగే ఆయా కూడళ్లలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని అనుబంధ శాఖలు ఆశా వర్కర్లు , ఏఎన్ఎంలు, మల్టీపర్పస్ సూపర్వైజర్లు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. రోజుకు నిర్దేశించిన దానికి తగ్గకుండా కంటి పరీక్షలు నిర్వహించాలని కంటి వెలుగు కార్యక్రమాన్ని ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు నిర్వహించాలని ఆదేశించారు, ఇందులకు విధులు కేటాయించిన అధికారులు సిబ్బంది సమయపాలన తప్పక పాటించాలని స్పష్టం చేశారు, ఈ బృహత్తర కార్యక్రమంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా నిబద్ధత పనిచేసే



ప్రజల మన్ననలను పొందాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ పై ఇబ్బందులు రాకుండా అధికారులు జాగ్రతలు తీసుకోవాలని ఆదేశించారు, కంటి వెలుగు కార్యక్రమం పై ప్రజలలో చైతన్యం కల్పించాలని తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమం ఆహ్వాన పత్రికను ప్రతి కుటుంబానికి అందిచే విధంగా చూడాలని, పంపిణీ చేసిన వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. కంటి వెలుగు క్యాంపు ఏర్పాటు ప్రారంభానికి ముందు సంబంధిత ప్రదేశం ఫోటోలను వాట్సాప్ ద్వారా పంపాలని తెలిపారు ఎందుకుగాను ఒక వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కంటి వెలుగు ప్రోగ్రాంలను పర్యవేక్షణ నిమిత్తము ప్రతి మండలానికి ఒక స్పెషల్ ఆఫీసర్లను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు అలాగే మండలాల్లో క్యాంపులు నిర్వహించే ప్రదేశాలలో నిరంతరాయంగా కరెంటు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఎస్సీని ఆదేశించారు. కంటి పరీక్షలు చేయించుకునే ప్రజలు తమ వెంట ఆధార్ కార్డును తీసుకొని రావాలని ప్రజలకు కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఓ పిడి రాంరెడ్డి, సిపిఓ ఇస్మాయిల్, డి.ఇ.ఓ, రాము, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమంలో
# ప్రజలందరినీ భాగస్వామ్యం చేయాలి

**ఎల్కతుర్తి జనవరి 10 (ప్రజామంటలు):** అవగాహన కార్యక్రమం లో మాట్లాడుతున్న జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమా ఎల్కతుర్తి లో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం లో ప్రజలందరిని భాగస్వామ్యం చేయాలని హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక లో ఎంపీడీవో ఆధ్వర్యంలో కంటి వెలుగు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారపల్లి సుధీర్ కుమార్ హాజరై మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమం దైవ సంబోధిత కార్యక్రమం అని దీన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని దీనికి యువత కూడా సహకారం చేయాలని అన్నారు. ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలతో తెలంగాణ ప్రభుత్వం దూసుకెళు ంటే ఓర్వలేని బిజెపి అభివృద్ధిని అడ్డుకుంటుందని అడ్డు పుల్ల వేస్తుందని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతుందని చెప్పడానికి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయని ఆయన అన్నారు తెలంగాణ ప్రజలు పన్నుల రూపంలో మూడు లక్షల అరవై ఏడు వేల కోట్లు కడుతుంటే కేంద్ర ప్రభుత్వం తిరిగి ఇచ్చింది 167,000 కోట్లని ఇంత వివక్ష ఎప్పుడు చూడలేదని కేంద్ర ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. జనవరి 18 నుండి 100 రోజులపాటు కంటి వెలుగు కార్యక్రమం జరుగుతుందని




అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తూర్పాటి సునీత, ఎంపీపీ మేకల స్వప్న వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, వైద్యాధికారి డాక్టర్ హమ్మద్, ఆశకార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, నర్సులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# జమాతే ఉలేమా సభ విజయవంతం

**హుజూరాబాద్ జనవరి 10 (ప్రజామంటలు):** హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో జరిగిన హుజురాబాద్ మరియు జమ్మికుంట జమాతే ఉలేమా ఆధ్వర్యంలో జరిగిన సభలో ముఖ్య అతిథులుగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మౌలానా ఇర్ఫాన్ కాస్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లాహ్ ఆర్థికంగా ఏదైనా ఇచ్చినప్పుడు అందులో కొంత భాగం నిరుపేదలకు సహాయం చేయాలి.ఎవరైనా ఆపదలో ఉన్నట్లయితే అలాంటి వారిని ఆదుకోవలసిన బాధ్యత అందరిపై ఉంటుందని తెలిపారు.ఇటీవల జమాతే ఉలేమా ఆధ్వర్యంలో మొహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రపై పరీక్ష పోటీలు నిర్వహించడం జరిగినది. దీనిలో మతాలకు అతీతంగా బాలురు బాలికలు ప్రతి ఒక్కరూ పరీక్ష పోటీలలో పాల్గొన్నారు.గంగా జమున తహీజిబ్ ను కొనసాగించడానికి ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో ఉండాలని కూడా ఈ సందర్భంగా మౌలానా ఇర్ఫాన్ కాస్మి విజ్ఞప్తి చేశారు,ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మరియు ప్రవేట్ %ుఁ% మైనార్టీ మరియు ఉర్దూ మీడియం పాఠశాలల నుంచి తెలుగు మీడియం ఇంగ్లీష్ మీడియం విద్యార్థిని విద్యార్థులు పాలోగొన్నరు. మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర పోటీ పరీక్షల్లో మొదటి మూడు స్థానాలు విజేతగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హుజురాబాద్ డివిజన్ మజీద్ ఈద్గా %ుఁ% కబ్రస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు అసోసియేషన్



అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల ఎంఐఎం పార్టీ అధ్యక్షులు గూలం అహ్మద్, బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు సాజిద్ ఖాన్, హుజురాబాద్ %ుఁ% జమ్మికుంట జమాతే ఉల్మా అధ్యక్షులు మిర్జా ఇమ్రాన్ బేగ్, జమాతే ఉలేమా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ముఫ్తీ యునుస్ కాస్మి, జమాతే ఉలేమా కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు గయాస్, ముఫ్తీ షాకీర్, మౌలానా నయీమ్, నజీర్, సూఫియాన్, సలీం, అజర్, నయ్యర్ పాల్గొన్నారు.



ఎం.సి.హెచ్. హాస్పిటల్ జనగామలో మంగళవారం ఒకే రోజు 35 డెలివరీలను చేసి రికార్డు సృష్టించారు. అందులో సాధారణం 14 కాగా 21 ఆపరేషన్లు చేశారు. పాల్గొన్న ఎం.సి.హెచ్. డాక్టర్ల బృందం డాక్టర్ శోభ, డాక్టర్ రజిని, మరియమ్మ సిస్టర్ సంగీత. అభినందించిన సూపరింటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు.

# రానున్న జాతీయ యూత్ డే (స్వామి వివేకానంద జయంతి)

**జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్రీడోత్సవాలు**

**ఎస్పీ సింధు శర్మ**


**జగిత్యాల జనవరి 10 (ప్రజామంటలు):** జనవరి 12 న జాతీయ యూత్ డే (స్వామి వివేకానంద జయంతి) సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్రీడోత్సవాలు జరుపుతున్నాం అని జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐపీఎస్ అన్నారు. ఈ



సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐపీఎస్ ఆదేశాల మేరకు జనవరి 12 జాతీయ యూత్ డే (స్వామి వివేకానంద జయంతి) ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని క్రీడలను కండెక్ట్ చేయడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఆటవిడుపు తో పాటు మంచి టీమ్ స్పిరిట్ వస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలో వాలీబాల్, కబడ్డీ, లాంగ్ జంప్, షాట్ పుట్, అథ్లెటిక్స్100 మీటర్స్, 800 మీటర్స్ లాంగ్ వంటి క్రీడా పోటీలను నిర్వహించడం జరిగింది. సంబంధిత పోలీస్ అధికారులు కార్యక్రమంలో పాల్గొని పాఠశాల విద్యార్థులను అభినందించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్
# అందజేసిన మంత్రి శ్రీనివాస్ యాదవ్

**సికింద్రాబాద్ జనవరి 10 (ప్రజామంటలు):** పేద, ధనిక అనే తేడా లేకుండా అనారోగ్య సమస్యలు ఏర్పడుతాయని, పేదలే ఆర్థిక ఇబ్బందులతో సరైన వైద్య



చికిత్సలు చేయించుకోలేక అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. రాంగోపాల్ పేట డివిజన్ కలాసిగూడ కు చెందిన రవి కుమార్ గత కొంత కాలంగా అనేమియా వ్యాధితో బాధపడుతున్నాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా సరైన చికిత్స పొందలేక ఆర్థిక సహాయం కోసం మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్ సహకారంతో మంత్రి శ్రీనివాస్ యాదవ్ ను ఆశ్రయించాడు. మంత్రి చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 1.5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం మంజూరు కాగా, మంజూరు పత్రాన్ని రవి కుమార్ కుమారుడు అవినాష్ కు మంగళవారం వెస్ట్ మారెడ్ పల్లి లోని తన నివాసంలో మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## బిజెపి దళితమోర్చా
# పట్టణ ఉపాధ్యక్షులుగా మహేష్

**జగిత్యాల జనవరి 10 (ప్రజామంటలు):** భారతీయ జనతాపార్టీ దళితమోర్చా పట్టణ ఉపాధ్యక్షులుగా బొల్లారపు మహేష్ ను నియమిస్తూ పట్టణ అద్యక్షులు నక్క జీవన్ నియామక పత్రం అందజేశారు. సోమవారం 12 వ వార్డులోని బిజెపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ నియామక పత్రం అందజేశారు. ఈ




సందర్భంగా జీవన్ మాట్లాడుతూ.... బీజేపీ లో చురకైన కార్యకర్తగా పనిచేస్తున్న మహేష్ సేవలు దళితమోర్చా కు అవసరమని భావించి దళితమోర్చా పట్టణ ఉపాధ్యక్షుడిగా మహేష్ ను నియమించడం జరిగిందని పేర్కొన్నారు. తన నియామకానికి కృషిచేసిన నక్క జీవన్, చిలకమర్రి మదన్ మోహన్ లకు కృతజ్ఞతలు మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు ఓరగంటి హరికృష్ణ, బొల్లారపు కళ్యాణ్ బాబు, కార్యదర్శి లింగంపల్లి పవన్, దళితమోర్చా నాయకులు ఉన్నారు.

# బల్దియా సిబ్బంది సమస్యలను పరిష్కరించండి

**జోనల్ కమిషనర్ కు యూనియన్ నేతల వినతిపత్రం**

**సికింద్రాబాద్ జనవరి 10 (ప్రజామంటలు):** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బల్దియా సిబ్బంది ఎదుర్కొంటున్న పలు సమస్యలను వెంటనే పరిష్కారించాలని



కోరుతూ గ్రేటర్ హైదరాబాద్ బీజేపీ మజ్దూర్ మోర్చా సెల్ అధ్యక్షులు ఊదరి గోపాల్, సికింద్రాబాద్ జోన్ ఎంప్లాయిన్ యూనియన్ ప్రెసిడెంట్ జోగు రాకేశ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సికింద్రాబాద్ జీహెచ్ఎమ్సీ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని కలసి ఉద్యోగ సిబ్బంది, కార్మికుల సమస్యలపై వినతిపత్రాన్ని అందచేశారు. గత కొంతకాలంగా అపరిష్కృతంగా ఉన్న బల్దియా కార్మికులు సమస్యల పరిష్కరించకపోతే, భవిష్యత్ కార్యాచరణ త్వరలో ప్రకటిస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ బాధ్యులు కృష్ణ, బి. నర్సింగ్ రావు, రాజలింగం, రాము, పోచయ్య, కే. స్వామి, కృష్ణ, కన్నా, సునీల్, మల్లేశ్, కృష్ణప్రసాద్, శేఖర్, మహేవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు భవనాలు, ఇతర నిర్మాణాల కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి నియామకం

**సైదాపూర్ జనవరి 10 (ప్రజామంటలు):** సైదాపూర్ మండలం బొమ్మకల్ గ్రామం లోతెలంగాణ భవన, ఇతర నిర్మాణాల కార్మికుల యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి గా బొమ్మకల్ గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు (మేస్త్రి) పల్ల తిరుపతి ని బొమ్మకల్ గ్రామ ఎంపీటీసీ ఏరుకొండ ఇందిరా సుధీర్ అభినందించారు. కార్యక్రమంలో పల్ల తిరుపతి కార్మికుల హక్కుల సాధనకై అహర్నిశలు కృషి చేస్తానని తెలుపుతూ భవన నిర్మాణ రంగంలోని పెండింగ్ క్లెయిమ్ లను త్వరగా మంజూరు చేయాలని, 4 లేబర్ కోడ్ ఆక్ట్ లను రద్దు చేయాలని, అలాగే లేబర్ సెస్ నిధులను కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని, కార్మికులందరికి కార్డు లు జారీ చేయాలని, కార్మికులు సరియైన సమయానికి



రెన్యూవల్ చేసుకోవాలి అని కోరినారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కదిరే రమేష్, ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్, బండి రమేష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రుద్రారపు రవితేజ, సైదాపూర్ అంబేద్కర్ మండల ప్రెసిడెంట్ రుద్రారపు శ్రవణ్ మహమ్మద్ ఇక్బాల్ చంద్రమోహన్ సర్దన స్వామి శ్రీను,మంతుర్తి ప్రవీణ్, రాజ్ కుమార్, ఎలబోయిన రాజు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం వెంటనే పంపిణీ చేయాలి

**గొల్లపల్లి జనవరి 10 (ప్రజామంటలు):** నెల పది రోజులు గడిచిన ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా పేద ప్రజలకు ఇచ్చే రేషన్ బియ్యం పంపిణీ చేయకయక



పోవడంతో పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే రేషన్ బియ్యం పంపిణీ చేయాలని కోరుతూ మంగళ వారం గొల్లపల్లి మండల ఉప తహసీల్దార్ సుమన్ కు గొల్లపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రభుత్వం ప్రతీ నెల ఒకటవ తేదీ నుండి పదవ తేదీ వరకు పంపిణీ చేయవలిసిన రేషన్ బియ్యం 10వ తేదీ వరకు పంపిణీ చేయలేదని,మూడు రోజుల్లో సంక్రాంతి పండుగ ఉన్నదని,ప్రజలు రేషన్ కోసం ఎదురు చూస్తున్నారని,నేటి వరకు ప్రభుత్వం రేషన్ పంపిణీ చేయకపోవడం,పేద ప్రజలను ఇబ్బందులకు చేయడమే అన్నారు. కావున ప్రభుత్వం వెంటనే రేషన్ బియ్యం పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు చిర్ర గంగాధర్, సరసాని తిరుపతి రెడ్డి, రేవల్ల సత్య నారాయణ, పురంశెట్టి వెంకటేష్, ఎంపీటీసీ లంబ లక్ష్మణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజి సర్పంచ్ కాసారపు అరవింద్ గౌడ్, చిర్ర దిలీప్, చెవులుమద్ది గంగాధర్, రమేష్, టౌన్ అధ్యక్షులు నేరళ్ల మహేష్, నవీన్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## బాబు మళ్లీ వస్తే అమరావతే రాజధాని

**మాకు అభ్యంతరం లేదు.. కానీ మా రాష్ట్రం అక్కడ ఉండకూడదు**

**విశాఖ ప్రత్యేక రాష్ట్రం కావలసిందే: ధర్మాన**

**శ్రీకాకుళం, జనవరి 10 (ప్రజామంటలు):** చంద్రబాబు మళ్లీ అధికారంలోకి వస్తే అమరావతినే రాజధాని చేస్తామని అంటారని.. దానిపై తమకు అభ్యంతరం లేదని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. కానీ విశాఖ ప్రత్యేక రాష్ట్రం కావలసిందేనని స్పష్టం చేశారు. మంగళవారమిక్కడ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'చంద్రబాబు వస్తే అమరావతే రాజధాని అంటారు. ప్రజలు ఇస్తే పెట్టుకోండి. మాకేం అభ్యంతరం లేదు. కానీ మా రాష్ట్రం అక్కడుంటే ఒప్పుకోం. విశాఖపట్నం ప్రత్యేక రాష్ట్రం కావలసిందే. ఇవాళ శ్రీకాకుళంలో రూ.కోటి ఖర్చుతో రోడ్డు వేస్తేనే అందరూ ఆనందపడిపోతున్నారు. శ్రీకాకుళం చుట్టూ సముద్రం ఉంది. ఇక్కడ ఫిషింగ్ హార్బర్ లేదు. జెట్టీ లేదు. ప్రాజెక్టులు పూర్తికాలేదు. గ్రామాల్లో తాగునీరు లేదు. మేమెలా ఉండాలి? రాష్ట్రానికి రాజధాని మారుతూ మారుతూ 80ఏళ్లు కావస్తోంది. ఇలా అయితే ఎలా? నోర్మూసుకుని ఉంటే మాపై దాడి జరుగుతూనే ఉంది. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు కేంద్రం 23 సంస్థలు ఇచ్చింది. వెనుకబడిన జిల్లా శ్రీకాకుళంలో రెండు సంస్థలైనా అప్పట్లో చంద్రబాబు నెలకొల్పాలి. అలా చేయలేదు. నాడు జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు.. పెద్దలు ఎందుకు నోరుమూసుకున్నారు. మీరు దేనికి ఎమ్మెల్యేలు, మంత్రులు..? మీరు చెబితే నేను వినాలా..? అభివృద్ధికి సంబంధించి ప్రశ్నించలేని ప్రతినిధులు.. ప్రజాప్రతినిధులా' అని వ్యాఖ్యానించారు. విశాఖను రాజధాని చేయాలి.. రాష్ట్రమూ చేయాలని తాను కోరుతున్నట్లు చెప్పారు

# ఓ డార్లింగ్ (కోతి) కథ

**పన్నెండు రోజులు సావాసం...**

నా పని ముగించుకొని అఫ్జల్ గంజ్ నుంచి మన ఫౌండేషన్ వచ్చే దారిలో ఒక సంచార జాతి వాళ్ళు ఈ కోతిని బందించి ఉంచారు. సరిగ్గా ఆహారం అందించకపోవడం వలన అది చాల నీరసంగా




కనిపించింది. నా వాహనాన్ని పక్కకు పార్కింగ్ చేసి వాళ్ళ వద్దకు వెళ్లి రిక్వెస్ట్ చేశాను ఆ కోతిని వదిలేయండి అని వాళ్ళు నాతో గొడవకు దిగారు... చాలా రిక్వెస్ట్ చేశాను అయినా వాళ్ళు వదిలేయం అని చెప్పారు. నా ఆలోచన కోతికి ఫ్రీడమ్ ఇవ్వాలని.. కాని వాళ్ళు ఇవ్వడం లేదు.. చివరికి ఒక నిర్ణయానికి వచ్చి ఆ కోతిని అమ్మండి. మీకు డబ్బులు ఇస్తాను అనే సరికి వాళ్ళు మాములుగా మాట్లాడడం ప్రారంభించారు. ఇంత ఇవ్వండి ఇచ్చేస్తాము అన్నారు. చాల ఎక్కువ అడుగుతున్నారు మీరు. అని రిక్వెస్ట్ చేసి బ్యారం ఆడి చివరికి వాళ్ళు చెప్పిన అమౌంట్ కి సగంకి సరే అన్నారు. డబ్బులు ఇచ్చేసి ఆ కోతిని ఫౌండేషన్ కి తీసుకవచ్చాను. పేరు పెట్టాలి కదా ఏం పేరు పెడితే బాగుంటుంది అని అలోచించి డార్లింగ్ అని పేరు పెట్టి స్నానం చేయించి అరటి పండ్లు, అన్నము తినిపించి దగ్గరికి తీసుకోవడం జరిగింది. డార్లింగ్ కు రోజు మంచి ఆహారం అందించడం వలన యాక్టివ్ గా తయారు అయింది. ఇంతకుముందు ఫుడ్ తినిపించాల్సి వచ్చింది.. తర్వాత తనకు తానుగా తింటుంది. చాల హుషారుగా మారింది. సో ఇక డార్లింగ్ కి స్వేచ్ఛను అందించాలనే ఉదేశ్యంతోనే అక్కడ వాళ్ళతో గొడవ పడి బ్యారమాడి తీసుకొచ్చాము. మనము స్వేచ్చని ఇవ్వాలి కదా. అందుకే ఈ రోజు ఆ డార్లింగ్ కి స్వేచ్ఛను అందించాలనే ఉద్దేశంతో చాలా విశాలమైన స్థలం ఉన్న వాటర్ వర్క్స్ వాళ్ళను సంప్రదించి అడిగితే వద్దు ఇక్కడ వదలకండి అన్నారు. మరో స్థలం కోసం అన్వేషణ సాగించి మెట్టు గూడ వద్ద ఒక దేవాలయం వందల చెట్ల మధ్యలో ఉంది. ఈ స్థలం అనుకూలంగా ఉంటుంది అనే



ఆలోచనతో రెండు రోజులకు కావలసిన ఆహారాన్ని తీసుకెళ్లి అక్కడ ఉంచి డార్లింగ్ ని విడిచిపెట్టడం జరిగింది.. గుడి వద్దకు ప్రజలు వస్తుంటారు. తినడానికి ఏమయినా ఇస్తుంటారు. చుట్టూ చెట్లు ఉన్నాయి అనే ఆలోచనతోనే అక్కడ విడిచి పెట్టడం జరిగింది.

**జంతువులను తాడుతో బందించవద్దు.**
**మనుషులను బంధాలతో బందించవద్దు, బాధించవద్దు.**
**ఎవ్వరికి ఎలాంటి హాని కలిగించకుండా, నలుగురికి మంచి చేస్తూ జీవితాన్ని కొసాగించాలి.**

మీ...
స్కై ఫౌండేషన్, స్కై ఫౌండేషన్ ట్రస్ట్,
9393613555 జీ 9493613555

## సమాజ శాంతి కోసం

# రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సేవలు

**రాపిడ్ యాక్షన్ ఫోర్స్ పాత్ర ప్రశంసనీయం**

**జగిత్యాల డిఎస్పీ ప్రకాష్**

**రాయికల్ జనవరి 10 (ప్రజామంటలు):** ప్రజల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందేలా రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కృషి చేస్తుందని జగిత్యాల డిఎస్పీ రత్నపురం ప్రకాష్, రూరల్ సి.ఐ. కృష్ణ కుమార్



లు పేర్కొన్నారు. రాయికల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం రాపిడ్ యాక్షన్ ఫోర్స్, పోలిసులు, ప్రజా ప్రతినిధులతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సమాజ శా0తి కోసం రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సేవలందిస్తుందని, అల్లర్లు, సంఘ విద్రోహ చర్యలు,ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ప్రాణాలను కూడా లెక్క చేయకుండా అంతర్గత శాంతి భద్రత పరి రక్షణలో ముందుంటారని ప్రశంసించారు. ప్రజలకు ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించేలా రాపిడ్ యాక్షన్ ఫోర్స్ అవగాహన సదస్సులు పెట్టి కవాతు నిర్వహిస్తున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా శాంతి సామరస్యాన్ని పెంపొందించెందుకు,ప్రజలకు అవగాహన కల్పించెందుకు ఎప్పుడైనా ఎక్కడైనా వివాదస్పదమైన సంఘటనలు జరిగే పరిస్థితులప్పుడు వెంటనే స్పందించి చర్యలు గైకొనెందుకు అణువుగా రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు చెస్తుందని అన్నారు. రాయికల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్, శివాజీ చౌక్, అంగడి బజార్, గాంధీ చౌక్, పటేల్ చౌక్, కొండా లక్ష్మన్ బాపూజీ ప్రాంతాలలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ప్రదర్శనలు ఇచ్చారు.అంతకు ముందు హకీంపేట 99వ రాపిడ్ యాక్షన్ ఫోర్స్ పట్టణంలో కవాతు నిర్వహిస్తున్నా సందర్భంగా 4 వ వార్డు కౌన్సిలర్ తురగ శ్రీధర్ రెడ్డి పూల వర్షంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కిరణ్ కుమార్ గౌడ్ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు వైస్ చైర్పర్సన్ గండ్ర రమాదేవి ఎంపీపీ సంధ్యారాణి, కౌన్సిలర్లు మహేందర్ సాయికుమార్, శ్రీధర్ రెడ్డి, నాయకులు రామ్మూర్తి, అచ్యుత్ రావు, ప్రసాద్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# టీబీ వ్యాధి పట్ల అప్రమత్తత, అవగాహన అవసరం

**ప్రపంచంలో టీబీ పేషంట్లు 10.6 మిలియన్ల మంది**

**దేశంలో పెరుగుతున్న టీబీ కేసులు**

**గాంధీ మెడికల్ కాలేజీలో టీబీ పై అవగాహన**

**సికింద్రాబాద్ జనవరి 10 (ప్రజామంటలు):** టీబీ (ట్యూబర్ కులోసిస్) వ్యాధి ఇన్ఫెక్షన్ వ్యాధి అని, ఇది ముందు జాగ్రతలతో, చికిత్సలతో నివారించవచ్చని, ప్రపంచంలో అత్యధికంగా టీబీ సోకిన దేశాల్లో మన దేశం ఒకటి అని, 2021 లెక్కల ప్రకారం ప్రపంచంలో మొత్తం 10.6 మిలియన్ల మంది టీబీ పేషంట్లు ఉండగా, ఇందులో 25 లక్షల 90 వేల మంది మన దేశంలోనే ఉన్నారని పలువురు వైద్య నిపుణులు పేర్కొన్నారు. గాంధీ మెడికల్ కాలేజీలో డీఎంఈ డా. కె. రమేశ్ రెడ్డి సూచనల మేరకు మంగళవారం సీఎంఈ (కంటిన్యూంగ్ మెడికల్ ఎడ్యుకేషన్ ) ప్రొగ్రాం కింద గాంధీ మెడికల్ కాలేజీ, గాంధీ ఆసుపత్రిలోని 140 మంది ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పీజీ వైద్య విధ్యార్థులకు టీబీపై అప్డేట్స్ ను వివరించి, అవగాహన కల్పించారు. టీబీ వ్యాధికి వైద్య చికిత్స, వ్యాధి సోకకుండా ముందస్తు చర్యలు తదితర అంశాలపై నిపుణులైన వైద్యులు అవగాహన కల్పించి, సందేహాలు నివృత్తి చేశారు. కార్యక్రమంలో గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాజారావు, ఎన్.టీ.ఈ.పీ ఫ్యాకల్టీ డా. సుమలత, డా. స్నేహ శుక్లా, గాంధీ ఆసుపత్రి రెస్పిరెటరీ మెడిసన్ ప్రొఫెసర్, ఎన్.టీ.ఈ.పీ నోడల్ ఆఫీసర్ డా.ఎం.జీ కృష్ణమూర్తి, మైక్రోబయాలజీ హెచ్ఓడీ డా. ఎస్.



రాజేశ్వర రావు, జనరల్ మెడిసన్ హెచ్.ఓ.డీ డా. శ్యామ్ సుందర్, డాట్ సెంటర్ వైద్యాధికారులు డా. ఎస్. విజయ్ కుమార్, డా. జి. రాములు, డా.వీణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కాలేజీ బాలికలకు రూ. 1.54 లక్షల ఆర్థిక సాయం

**ఏటూరు నాగారం జనవరి 10 (ప్రజామంటలు):** ఏటూరునాగారం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చదువుతున్న నిరుపేద, ప్రతిభావంతులైన బాలికలకు మలబార్ గోల్డ్ రూ. 1.54 లక్షల స్కాలర్షిప్ లు మంజూరు చేసింది. మంగళవారం హన్మకొండలోని పింగిళి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆడిటోరియం నిర్వహించిన స్కాలర్షిప్ ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఇంటర్మీడియట్ ఆర్ఐఓ మాధవరావు మాట్లాడుతూ.... మలబార్ గోల్డ్ చేస్తున్న సామాజిక బాధ్యతను అభినందించారు. స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సహాయాన్ని బాలికలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి లోకి రావాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎంపీ భగవద్గీత మాట్లాడుతూ.... తమ కాలేజీ నుండి పందొమ్మిది మంది బాలికలకు ఒక్కొక్కరికి రూ.8000 లను మలాబార్ గోల్డ్ వారు స్కాలర్షిప్ అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. చక్కగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని కోరారు. జీవితంలో లక్ష్య సాధన కోసం నిరంతరం శ్రమించాలని పిలుపుచ్చారు. ఈ కార్యక్రమంలో అర్బన్ డిఐఇఓ గోపాల్, మలాబార్ ఎండీ, వంశీ, అనూష, గణపతి అధ్యాపకులు ఓ. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.








## ఫ్రిజ్‌లో కూరగాయలు

# ఎన్ని రోజులుంచాలి?

ఫ్రిడ్జ్‌లో కొన్నివారాలపాటు కూరగాయల్ని ఉంచి.. వాటిని బయటకు తీసి వండడం ఇప్పుడు చాలామందికి అలవాటుగా మారింది. కానీ ఇలా వారాల తరబడి ఫ్రిజ్‌లో ఉన్న కూరగాయాలను వండుకుంటే వాటిలోని విటమిన్లు కోల్పోయి పలు అనారోగ్య సమస్యలకు దారితీస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

- వండిన ఆహారాన్ని పూర్తిగా చల్లారిన తర్వాత ఎయిర్‌టైట్ కంటైనర్ బాక్స్‌లో పెట్టుకుని ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి. ఇలా బాక్సుల్లో పెట్టుకున్న ఆహారాన్ని రెండు మూడు రోజుల్లోనే తినేయాలి. ఒకవేళ నిల్వ ఉండే ఆహారాలైనా సరే ఒక వారానికి మించి ఫ్రిజ్‌లో నిల్వ చేయకుండా ఉంటే మంచిదని వైద్యులు చెబుతున్నారు.
- రైస్‌ని ఫ్రిజ్‌లో నిల్వ చేయకుండా ఉంటేనే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఫ్రిజ్‌ని పెట్టుకున్నా.. ఒక్కరోజు వ్యవధిలోనే తినేయాలి.
- చికెన్, మటన్, చేప, పాల ఉత్పత్తులు, గుడ్లు వంటివి ఫ్రిజ్‌లో వారం రోజుల కంటే ఎక్కువరోజులు నిల్వ ఉంటే వాటి రుచి పోతుంది. పండ్లు, బ్రెడ్, కూరగాయలు మూడు లేదా నాలుగురోజులపాటే నిల్వ ఉంచుకోవాలి. అంతకుమించి ఎక్కువరోజులు నిల్వ ఉంచితే అనారోగ్యానికి గురిచేసే బ్యాక్టీరియా చేరుతుంది.
- ఫ్రిజ్‌లో నిల్వ ఉంచకుండా.. ఏ పదార్థాలనైనా తాజాగా తీసుకుంటేనే ఆరోగ్యానికి మంచిదని వైద్యులు చెబుతున్నారు.

## టీడీపీ మాజీ మంత్రికి చెక్ చెప్పేస్తున్నారా...?

ఆయన సీనియర్ మోస్ట్ పొలిటీషియన్. కాంగ్రెస్ రాజకీయాల్లో బాగా రాణించి మంత్రిగా పనిచేసిన వారు. ఉమ్మడి విజయనగరం జిల్లాకు చెందిన శత్రుచర్ల విజయరామరాజు వైఎస్సార్ అనుంగు అనుచరుడిగా రాజకీయాలను చాలా కాలం పాటు శాసించారు. అనేక పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేశారు. అటువంటి ఆయనకు రాష్ట్ర విభజన వల్ల పార్టీ మారక తప్పింది కాదు. 2014లో తెలుగుదేశంలో చేరితే టికెట్ దక్కలేదు. ఇక మూడేళ్ళ తరువాత ఆయనకు ఎమ్మెల్సీగా చంద్రబాబు అవకాశం ఇచ్చారు. విజయనగరం జిల్లాలో శత్రుచర్ల ఫ్యామిలీ పలుకుబడిని వాడుకుందామనుకుంటే అక్కడ వైసీపీ జెండావే ఎపుడూ ఎగురుతూ వస్తోంది. కురుపాంలలో వైసీపీ వరసబెట్టి గెలుస్తూ వస్తోంది. దాంతో ఈ సీనియర్ నేతకు తెలుగుదేశం ఇపుడు ప్రాధాన్యతను తగ్గించేస్తోంది అని అంటున్నారు. శత్రుచర్ల మరోమారు ఎమ్మెల్యేగా పోటీ చేయాలని చూస్తున్నారు. ఆయన ఎమ్మెల్సీ సభ్యత్వం ఈ ఏడాది మార్చితో ముగుస్తోంది. దాంతో వచ్చే ఎన్నికల్లో సేఫ్ ప్లేస్ చూసుకుని పోటీ చేయాలని ఆశిస్తున్నారు. అయితే చంద్రబాబు మాత్రం కొత్త తరం నాయకుల వైపు చూస్తున్నారు అని అంటున్నారు. ఇటీవల బాబు విజయనగరం జిల్లా టూర్ లో సైతం శత్రుచర్లకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వలేదు అని అంటున్నారు. ఆయన తమ్ముడు కుమార్తెగా ఉన్న పల్లవీరాజ్ కి కురుపాం టికెట్ కోసం ప్రయత్నం చేసినా బాబు నుంచి పెద్దగా సానుకూలత వ్యక్తం కాలేదని అంటున్నారు. శత్రుచర్ల పలుకుబడి బాగా తగ్గిపోవడం వరసబెట్టి తెలుగుదేశానికి ఓటములే ఎదురుకావడంతో బాబు సైతం యువ నాయకత్వం వైపు చూస్తున్నారు అని అంటున్నారు. కురుపాం పార్వతీపురంలలో వైసీపీ బలంగా ఉంది. దాంతో ధీటైన అభ్యర్థులను అన్వేషిస్తున్నారు అని అంటున్నారు. ఈ నేపథ్యం నుంచి చూస్తే శత్రుచర్ల ఆశలకు తెలుగుదేశం అధినాయకత్వం దాదాపుగా చెక్ చెప్పేసింది అని అంటున్నారు. ఆయన వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్నా తన తమ్ముడు కూతురుకు టికెట్ దక్కించుకోవాలనుకున్నా పార్టీ మారడమే మార్గమా అన్న చర్చ నడుస్తోంది. వైసీపీలోకి శత్రుచర్ల ఫ్యామిలీ రావచ్చు అని గతంలో ప్రచారం సాగింది. మరి ఇపుడు చూస్తే అదే నిజం అవుతుందా అన్నది కూడా చూడాల్సి ఉంది. ఏది ఏమైనా చంద్రబాబు గతంలో మాదిరిగా వ్యవహరించడంలేదు మొహమాటాలకు అసలు పోవడం లేదు అని అంటున్నారు.

## గంటాకు సీటూ చోటూ ఎక్కడ...?

మాజీ మంత్రి ఉమ్మడి విశాఖ జిల్లా బిగ్ షాట్ గంటా శ్రీనివాసరావుకు వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు సీటేది సరైన చోటేది అన్న ప్రశ్నలు ఇపుడు వస్తున్నాయి. గంటా నాలుగేళ్ల పాటు తన రూటే సెపరేట్ అన్నట్లుగా ఉన్నారని సొంత పార్టీలోనే అంటున్నారు. ఇపుడు ఆయన భావి నాయకుడు నారా లోకేష్ తో భేటీ అవడం ద్వారా చురుకుగానే వ్యవహరించారు.పార్టీతో ఏర్పడిన గ్యాప్ ని ఆయన తగ్గించుకుంటున్నారు. అదే టైం లో లోకేష్ నాయకత్వానికి జై కొడుతున్నారు. అంతా ఓకే కానీ తెలుగుదేశం పార్టీ గంటాను ఈ దశలో మళ్ళీ చేరదీస్తుందా అన్న ప్రశ్నలు వస్తున్నాయి. సొంత పార్టీలో గంటా అంటే గిట్టని మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ఉన్నారు. ఆయన ఆ మధ్యనే పార్టీలో కొన్ని బురద పాములు ఉన్నాయని ఇండైరెక్ట్ గా గంటా మీద సెటైర్లు వేశారని ప్రచారం జరిగింది. వాటిని దగ్గరకు చేరనీయవద్దు అని ఆయన హై కమాండ్ కి సూచించారు కూడా. మరి గంటా నేరుగా లోకేష్ తో భేటీ కావడం ద్వారా సమస్య ఎక్కడ ఉందో అక్కడ నుంచే పరిష్కరించుకోవాలని చూస్తున్నారు అని అంటున్నారు. కానీ తెలుగుదేశం పార్టీతో జనసేనకు పొత్తులు కుదిరితే కీలకమైన నియోజకవర్గాలు అన్నీ ఆ పార్టీకే వెళ్తాయని చెబుతున్నారు. అందులో గంటా కోరేవి పోటీ చేయాలనుకునే నియోజకవర్గాలు కూడా ఉన్నాయని అంటున్నారు. ప్రస్తుతం గంటా ప్రాతినిధ్యం వహిస్తున్న విశాఖ నార్త్ సీటును కూడా జనసేన కోరినట్లుగా ప్రచారం సాగుతోంది. అలాగే గంటా ఎంతో ఇష్టపడే భీమునిపట్నం గాజువాక చోడవరం అనకాపల్లి ఎలమంచిలి కూడా జనసేన పొత్తులో భాగనగా కోరినట్లుగా చెబుతున్నారు. మరి ఈ సీట్లు కనుక జనసేనకు ఇస్తే గంటా ఎక్కడ నుంచి పోటీ చేస్తారు అని అంటున్నారు. గంటా వచ్చే ఎన్నికల్లో చోడవరం నుంచి కానీ భీమిలీ నుంచి కానీ పోటీ చేయలానుకుంటున్నట్లుగా చెబుతున్నారు. కానీ ఇపుడు చూస్తే ఈ సీట్లు జనసేన కోరితే ఇవ్వకతప్పదని అంటున్నారు. ఈ సీట్లలో ఆ పార్టీ కూడా బలంగా ఉంది. పైగా గట్టి అభ్యర్థులు జనసేనకు ఉన్నారని అంటున్నారు. దాంతో పాటు గంటాకు గత ఎన్నికల్లోనే కోరుకున్న భీమిలీ సీటుని ఇవ్వలేదు అన్న బాధ ఉంది. దాంతోనే ఆయన గెలిచిన తరువాత పార్టీకి ఎడం పాటించారు అని అంటారు. ఒక దశలో వేరే పార్టీలోకి వెళ్లాలని చూశారని అంటారు. కానీ ఇపుడు చూస్తే గంటా తెలుగ్దుదేశంలో కొనసాగితే మాత్రం విశాఖ జిల్లాలో ఆయనకు పోటీ చేసేందుకు సీటు లేదని చెప్పాలి.

# బందిపోటు దొంగగా పవన్ కళ్యాణ్ ?

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ క్రిష్ కాంబోలో భారీ అంచనాలతో తెరకెక్కుతున్న హరిహర వీరమల్లు సినిమాలోపవన్ కళ్యాణ్ ఒక బందిపోటు దొంగగా కనిపిస్తారని టాక్. ఇక ఈ సినిమా కథ 17వ శతాబ్దంఔరంగజేబు సామ్రాజ్యం నాటి నేపథ్యంతో వస్తుంది. సినిమాలో పవన్ ఇదివరకు ఎప్పుడూ చూడని విధంగా లుక్స్ యాక్షన్ తో కనిపిస్తారని తెలుస్తుంది. ఇక సినిమాలో పవన్ దొంగగా కోహినూర్ వజ్రాన్ని దొంగిలిస్తారట. ఔరంగజేబు సామ్రాజ్యంలో ఉన్న కోహినూర్ ను పథకం ప్రకారం వీరమల్లు తన సొంతం చేసుకుంటారట. ఈ సీన్స్ సినిమాలో చాలా స్పెషల్‌గా సినిమాకు హైలెట్ గా ఉంటాయని తెలుస్తుంది. క్రిష్ ఈ సినిమాను చాలా ఫోకస్ తో తెరకెక్కిస్తున్నారు. పవన్ కెరీర్ లో డిఫరెంట్ మూవీగా హరి హర వీరమల్లు సినిమా వస్తుందన్నచర్చ సాగుతోంది. సినిమా అంతా ప్రేక్షకులకు ఒక అద్భుతమైన అనుభూతి అందిస్తుందని అంటున్నారు. ప్రేక్షకులకు కావాల్సిన వినోదంతో పాటుగా 17వ శతాబ్దం నాటి కథను కూడా క్రిష్ ఈ సినిమాతో చెప్పబోతున్నారు. సినిమాలో హీరోయిన్స్‌గా నిధి అగర్వాల్, జాక్వెలిన్ నటిస్తున్నారు. బాలీవుడ్ హీరోయిన్ నోరా ఫతేహి కూడా ఈ సినిమాలో స్పెషల్ రోల్ లో నటిస్తుందని తెలుస్తుంది. పవన్ ఈ సినిమా మీద పూర్తి నమ్మకంతో ఉన్నాడని తెలుస్తుంది. నిర్మాత ఏ.ఎం రత్నం కూడా సినిమాను ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా ఖర్చు పెడుతున్నారు. పవన్ హరి హర వీరమల్లు సినిమా పాన్ ఇండియా మూవీగా వస్తుంది. సినిమా తప్పకుండా ప్రేక్షకుల అంచనాలకు తగినట్టుగానే ఉంటుందని చెప్పొచ్చు. సినిమాలో ఔరంగజేబు పాత్రలో బాలీవుడ్ స్టార్ బాబీ డియోల్ నటిస్తున్నారు.






## వినరో భాగ్యము విష్ణుకథ టీజర్ విడుదల

కిరణ్ అబ్బవరం హీరోగా నటిస్తోన్న తాజా చిత్రం 'వినరో భాగ్యము విష్ణుకథ' ఇప్పటికే లాంచ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్, గ్లింప్స్ వీడియోలకు మంచి స్పందన వస్తోంది. మేకర్స్ ఈ మూవీ టీజర్‌ను విడుదల చేశారు.నా పేరు విష్ణు మా జీవితాలన్నీ ఏడుకొండల చుట్టూ తిరుగుతా ఉంటయి. ఇంకొన్ని రోజుల్లో మీరందరూ చూడబోయేదే నా కథ.. అంటూ కిరణ్ అబ్బవరం చెప్పే సంభాషణలతో మొదలైంది టీజర్. ఈ సినిమా కథేంటో అని రౌడీ గ్యాంగ్ అడుగుతుంటే.. కాన్సెప్ట్‌తో మొదలై.. లవ్వూ కామెడీ మిక్సయి.. రైమ్ నుంచి సస్పెన్స్ వైపు సాగే ఒక ఇంటెన్స్ యాక్షన్ డ్రామా అనుకోవచ్చంటున్నాడు కిరణ్ అబ్బవరం. ఈ చిత్రంలో మురళీ శర్మ క్యారెక్టర్ ఫుల్ ఎంటర్‌టైన్ మెంట్ అందించేలా సాగనున్నట్టు టీజర్ ద్వారా తెలుస్తోంది. అంతేకాదు ఈ చిత్రంలో మురళీ శర్మ సామజవరగమన పాటను ఇమిటేట్ చేయబోతున్నాడని టీజర్‌తో చెప్పేశాడు డైరెక్టర్. మొత్తానికి టీజర్‌తోనే అందరి అటెన్షన్ ను తనవైపుకు తిప్పుకుంటున్నాడు డైరెక్టర్. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, అల వైకుంఠపురంలో మూవీ లవర్స్ కు మా టీం ఓ సర్‌ప్రైజ్ ప్లాన్ చేసింది అంటూ కిరణ్ అబ్బవరం ఇప్పటికే షేర్ చేసిన ఈ వీడియో నెట్టింట్లో ట్రెండింగ్ అవుతోంది. ఆ సర్‌ప్రైజ్ ఇదేనని టీజర్‌తో క్లారిటీ వచ్చేసింది. వినరో భాగ్యము విష్ణుకథ ఫిబ్రవరి 17న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలయ్యేందుకు రెడీ అవుతోంది. ఈ చిత్రంలో కశ్మీర పరదేశి హీరోయిన్‌గా నటిస్తోంది. నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో.. జీఏ2 పిక్చర్స్ పతాకంపై ఈ చిత్రాన్ని బన్నీవాసు నిర్మిస్తున్నారు. మురళీ కిషోర్ అబ్బురూ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. చేతన్ భరద్వాజ్ మ్యూజిక్ అందిస్తున్నాడు.

# పఠాన్‌లో టెర్రరిస్ట్‌గా జాన్ అబ్రహాం

యశ్ రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌లో బాలీవుడ్ స్టార్ హీరో షారుఖ్ ఖాన్ నటిస్తోన్న ప్రాజెక్ట్ పఠాన్ . సిద్దార్థ్ ఆనంద్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ లాంఛ్ చేశారు. పాకిస్థాన్ నుంచి ఆపరేషన్‌ను కొనసాగించే లీడింగ్ టెర్రరిస్ట్ గ్రూప్‌ను నిర్వహించే వ్యక్తిగా జాన్ అబ్రహాం నటిస్తున్నాడు. జాన్ అబ్రహాం భారత్‌కు, భారత ప్రభుత్వానికి భయానకమైన అల్టిమేటమ్ జారీ చేస్తాడని ట్రైలర్ తో అర్థమవుతుంది. తన దేశం కోసం ఏదైనా చేసే ఇండియన్ స్పై ఏజెంట్‌గా షారుఖ్‌ఖాన్ కనిపించబోతున్నాడు. జాతి వ్యతిరేక కార్యకలాపాలను నియంత్రించడానికి చేసే ఆపరేషన్‌లో షారుఖ్‌ఖాన్‌తో కలిసి మిషన్‌లో పాల్గొంటుంది దీపికాపదుకొనే. అయితే చివరికి యుద్ధం ఎలా ముగిసిందనేది సస్పెన్స్ లో పెడుతూ కట్ చేసిన ట్రైలర్ సినిమాపై క్యూరియా సిటీ పెంచుతోంది. పఠాన్ జనవరి 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రమోషన్స్ మొదలుపెట్టింది షారుఖ్ ఖాన్ టీం. పఠాన్‌లో దీపికా పదుకొనే ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. జాన్ అబ్రహాం నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటిస్తున్నాడు. హిందీ, తమిళం, తెలుగు భాషల్లో విడుదల కాబోతుంది. దీపికా-షారుఖ్ ఖాన్ కాంబినేషన్‌లో వస్తున్న మూడో సినిమా కావడంతో పఠాన్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి.





గతేడాది పలు సౌతిండియా సినిమాలు పాన్ ఇండియా స్థాయిలో అలరించిన విషయం తెలిసిందే. అందులో.. 'ఆర్‌ఆర్‌ఆర్', 'కేజీయఫ్ ఛాప్టర్ 2', 'కాంతారా' తో పాటు పలు చిత్రాలు ఉన్నాయి. వీటిలో 'కాంతారా' అయితే ఎటువంటి అంచనాలు లేకుండా వచ్చి సంచలన విజయాన్ని నమోదు చేసుకుంది. హోంబలే ఫిల్మ్స్ నిర్మించిన ఈ చిత్రంలో రిషబ్ శెట్టి హీరోగా నటించడంతోపాటు దర్శకత్వం వహించాడు. కేవలం రూ.16 కోట్ల బ్జడెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.400 కోట్ల వసూళ్లు సాధించింది. కర్ణాటకలోని మంగుళూరుకి చెందిన 'భూతకోల' ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రానికి దేశవ్యాప్తంగా సినీ ప్రేక్షకులు కనెక్ట్ అయిపోయారు. ముఖ్యంగా సినిమా చివరి 20 నిమిషాల్లో రిషబ్ శెట్టి నటనకి ముగ్ధులయి పోయారనే చెప్పాలి. దీంతో ఎటువంటి ప్రచారం లేకుండా కేవలం మౌత్ టాక్‌తోనే మంచి విజయాన్ని సాధించింది. తాజాగా ఈ సినిమా మరో ఘనత సాధించింది. అది కూడా చాలా సైలెంట్‌గా. 'ఆస్కార్' అవార్డులకి ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రేజ్ తెలిసిందే. ప్రతి మూవీ టెక్నిషియన్ ఒక్కసారైనా ఆ అవార్డుని అందుకోవాలని ఉవ్విళ్లూరుతారు. 'ఆస్కార్ 2023'కి 'కాంతారా' సినిమా రెండు విభాగాల్లో కంటెస్టెషన్ లిస్ట్‌లో చోటు సాధించింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ నటుడు విభాగాల్లో టాప్ 15 జాబితాలో ఈ చిత్రం నిలిచింది. టాప్ 5లో నిలుస్తుందో లేదో చూడాలి. ఈ విషయాన్ని తెలుపుతూ.. 'కాంతారా' నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ సోషల్ మీడియాలో ఓ ట్వీట్ చేసింది. అందులో.. 'కాంతారా'కి 2 ఆస్కార్ అర్హతలు లభించినందుకు ఆనందంగా ఉంది! మాకు మద్దతుగా నిలిచిన వారందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు. మీ అందరి మద్దతుతో ఈ ప్రయాణాన్ని పంచుకోవడం సంతోషంగా ఉంది. ఆస్కార్‌లో మెరవడానికి ఎదురుచూస్తున్నాం' అని రాసుకొచ్చింది. కాగా.. ఇప్పటి వరకూ గుజరాతీ చిత్రం 'ది ఛెల్లో షో', టాలీవుడ్ చిత్రం 'ఆర్‌ఆర్‌ఆర్' మాత్రమే ఆస్కార్ బరిలో ఉన్నాయని అందరూ అనుకున్నారు. సడెన్‌గా ఈ లిస్ట్‌లో 'కాంతారా' చేరడం విశేషం.


# ఆస్కార్ అర్హతా చిత్రాల్లో కాంతారా





## మరోమారు గూఢచారిగా వస్తోన్న అడవిశేష

మేజర్, హిట్ 2 చిత్రాలతో కిందటేడాది వరుస విజయాలను అందుకున్న అడివి శేష్.. ఇప్పుడు 'గూఢచారి' సీక్వెల్ కోసం రెడీ అవుతున్నాడు. 'జీ2' టైటిల్‌తో రీసెంట్‌గా అనౌన్స్ చేసిన ఈ మూవీ నుంచి సోమవారం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. స్టైలిష్ లుక్‌లో ఉన్న శేష్ బిల్డింగ్ పై నుండి దూకుతూ గన్‌తో ఒకరిని కాల్చడం కనిపిస్తుంది. ఈ సినిమా కోసం అడివి శేష్ సరికొత్తగా మేకోవర్ అయినట్టు అర్ధమవుతుంది. దీంతోపాటు ప్రీ విజన్ వీడియోను కూడా విడుదల చేశారు. ఇందులో శేష్‌ను ఇండియా నుండి ఆల్ప్స్ పర్వతాల వరకు వెళ్ళే గూఢచారిగా చూపించారు. త్వరలోనే షూటింగ్ ప్రారంభమవుతుందని ప్రకటించిన టీమ్..దీన్ని ఇంటర్‌నేషనల్ లెవెల్‌లో తెరకెక్కిస్తున్నట్టు చెప్పింది. ఈ చిత్రానికి శేష్ కథను అందించగా.. 'మేజర్' మూవీ ఎడిటర్ వినయ్ కుమార్ సిరిగినీడి దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఈ భారీ బ్జడెట్ ప్యాన్ ఇండియా సినిమాను ఏకే ఎంటర్‌టైన్మెంట్స్, పీపుల్ మీడియా, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ సంస్థలు కలిసి నిర్మిస్తున్నాయి.



## హనుమాన్ ప్రమోషన్స్ స్టార్ట్

తేజ సజ్జ హీరోగా ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రూపొందుతున్న సూపర్ హీరో మూవీ 'హనుమాన్'. అమృత అయ్యర్ హీరోయిన్. కె.నిరంజన్ రెడ్డి నిర్మిస్తున్నారు. షూటింగ్ పూర్తిచేసుకుని, పోస్ట్ ప్రొడక్షన్‌లో బిజీగా ఉన్న మేకర్స్, ప్రమోషన్స్ కూడా స్టార్ట్ చేశారు. ఇటీవల విడుదల చేసిన టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. సోమవారం మూవీ రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. భారతీయ ఇతిహాసాల ఆధారంగా తెరకెక్కు తున్న ఈ చిత్రాన్ని మే 12న విడుదల చేస్తున్నట్టు సోమవారం ప్రకటించారు. 'ద మోస్ట్ పవర్‌ఫుల్ సూపర్ హీరో హనుమాన్' అంటూ మనదేశంతో పాటు అమెరికా, చైనా, జపాన్, యు.కె, స్పెయిన్, ఆస్ట్రేలియా, జర్మనీ, శ్రీలంక, మలేషియా దేశాల్లో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, మరాఠీ భాషల్లో సినిమా రిలీజ్ కానుందని అనౌన్స్ చేశారు. వరలక్ష్మి శరత్‌కుమార్, వినయ్ రాయ్, గెటప్ శ్రీను, సత్య ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com